






# అంతర్రాష్ట్ర సైబర్ మోసగాళ్ల గ్యాంగ్ అరెస్ట్



- ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో నలుగురిపై కేసు నమోదు
- నిందితుల్లో ఒకరు మైనర్
- 1500 సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్స్, మదర్ బోర్డ్స్, బ్యాటరీస్ స్వాధీనం
- సైబర్ క్రైమ్ నేరాలకు పరోక్షంగా సహకరిస్తూ మోసాలు చేస్తున్న నిందితులు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

10



## ఆదిలాబాద్ జిల్లాకు
# పథకాల పంట

- పోలీస్ క్రీడల్లో జిల్లాకు 8 పథ కాలు
- బ్యాడ్మింటన్ సింగిల్స్ లో రజ త పథకం సాధించిన డిఎస్ పి కె ఇంద్రవర్ధన్
- పోలీస్ క్రీడల్లో పథకాలు సా ధించిన 3 మహిళా కానిస్టేబు ళ్లు
- 400, 800 మీటర్ల పరుగులో స్వర్ణ పథకాన్ని సాధించిన ఏ ఆర్ కానిస్టేబుల్ పి పూజ
- యోగాలో బంగారు, కాంస్య పథకాలు సాధించిన మహిళ కానిస్టేబుల్ రూప
- 70 కేజీల కేటగిరి బాడీ బిల్డిం గ్ లో కాంస్య పథకం
- జిల్లాకు మూడు బంగారు, నా లుగు కాంస్య, ఒక రజత పథ కాలు
- జాతీయస్థాయిలో పోటీపడి జిల్లా కీర్తి ప్రతిష్టలు పెంచాలని సూచించిన జిల్లా ఎస్పీ

12

# ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

**ఐటీడీఏ పివో యువరాజ్ మార్మాట్**

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 23, (ప్రజా జ్యోతి)**

ప్రతీ సోమవారం ప్రజావాణి అందిన దరఖా స్తులపై క్షేత్రస్థా యి లో పరిశీ లించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వ యంతో చర్యలు తీసుకోవాల ని ఉట్నూర్ ఐటీడీఏ పివో యువరాజ్ మార్మాట్ అన్నా రు. సోమవారం కార్యాలయం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్య లపై ప్రజల నుంచి అర్జీలు స్వీ కరించారు. గుడిహత్నూర్ మండలం తోషం గ్రామానికి చెందిన మెస్రం నారాయణ తనకి బోర్ వెల్ మంజూరు కల్పించామని, ఉట్నూర్ మం డలం బిరసైపేట్ గ్రా మానికి చెందిన ఎల్లయ్య రైతుభరోసా అందించాలని కోరారు. కేరెమె రి మండలం కేస్లాగూడ గ్రామా నికి చెందిన భూమేశ్వర్ తన కి ఆర్థిక సహాయం అర్జీ కోరా రు, వివిధ ప్రాంతా లనుండి వచ్చిన ప్రజలు పింఛన్, ఇం దిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల మం జూరు, వ్యవ సాయ, రెవెన్యూ శాఖలకు సంబంధిం చిన స మస్యలు పరిష్కరించాలని ద రఖా స్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అ ధికారులు పాల్గొన్నారు.



# కార్యకర్తల నిర్మాణం ద్వారానే పార్టీకి ఉజ్వల భవిష్యత్తు

‹ భాజపా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్

**మంచిర్యాల, 23, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి):** కార్యకర్తల నిర్మాణం ద్వారానే పార్టీకి ఉజ్వల భవిష్యత్తు అని భాజపా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్ అన్నారు. పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ శిక్షణా అభియాన్‌లో భాగంగా సోమవారం భాజపా మంచిర్యాల జిల్లా శిక్షణా కార్యశాల జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముందు జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన శిక్షణా కార్యశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ, పార్టీలో సామాన్య కార్యకర్తకు శిక్షణ అందించడం ద్వారా పార్టీ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. అదే దృష్టితో ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి దేశవ్యాప్తంగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా రాబోయే నెల రోజులపాటు మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో శిక్షణా శిబిరాలు నిర్వహించి, అనేకమంది కార్యకర్తలకు పార్టీ సంస్థాగత నిర్మాణం, సిద్ధాంతాలు, ఆధునిక రాజకీయ పోకడలు తదితర అంశాలపై శిక్షణ అందించనున్నట్లు వెల్లడించారు. పార్టీలో క్రమశిక్షణ అత్యంత ప్రధానమని, క్రమశిక్షణ లేని కార్యకర్తలను పార్టీ ఉపేక్షించదని స్పష్టం



చేశారు. ఎంత పెద్ద నాయకులైనా పార్టీ విధానాలకు కట్టుబడి పనిచేయాల్సిందేనని సూచించారు. వివిధ మండలాల్లో శిక్షణా తరగతుల ఏర్పాట్లు చేయాలని, ప్రతి మండలంలో శిక్షార్థుల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వక్తలుగా కోమాల ఆంజనేయులు (ఆసిఫాబాద్ జిల్లా ఇన్‌చార్జ్), కన్నెబోయిన ఓదెలు (మంచిర్యాల జిల్లా ఇన్‌చార్జ్), శిక్షణ అభియాన్ కన్వీనర్ ఎనగందుల కృష్ణమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే శిక్షణ అభియాన్ కో-కన్వీనర్లు పట్టి వెంకట కృష్ణ, రాచర్ల సంతోష్, వివిధ మండలాల అధ్యక్షులు, జిల్లా పదాధికారులు, ప్రత్యేక ఆహ్వానితులు, మండల శిక్షణ టీం సభ్యులు హాజరయ్యారు.

# గల్ఫ్ స్వచ్ఛంద సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ కిట్స్ అందచేత

**జన్నారం,ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి)** జన్నారం మండలం ధర్మారం గ్రామ గల్ఫ్ స్వచ్ఛంద సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ధర్మారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్ ను అందజేశారు.ఆ గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా ఆసక్తి కనబరిచి ముందుండాలని ఉద్దేశంతో సోమవారం రోజున వారు క్రీడా సామాగ్రిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎంబడి సత్తన్నకు అందజేశారు.ఈ సందర్భంగా ధర్మారం గల్ఫ్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు మగ్గిడి తిరుపతి మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతోపాటు ఆటలకు కూడా ముఖ్య ప్రాధాన్యత ఇవ్వాలని రోజు ఆటలతో వ్యాయామం జరిగి ఆరోగ్యంగా ఉంటామని అప్పుడే చదువుపై కూడా ఏకాగ్రత సాధించవచ్చని అన్నారు. అనంతరం అటెండర్ గా సేవలందిస్తున్న గొల్లపల్లి




నారాయణ మరియు మధ్యాహ్న భోజన నిర్వహకులు మగ్గిడి లచ్చక్క, చిట్యాల విజయ లను వారు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ అసోసియేషన్ సభ్యుల రాచకొండ రాజేష్, నమిలికొండ కాంతారావు, చిట్యాల రాజు, తడకపెల్లి వరుణ్, పాఠశాల సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

జైపూర్ మండలంలోని ఇందారం ఎక్స్ రోడ్డు సమీపంలో సోమవారం ట్రాఫిక్ నియమాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ నవీన్ కుమార్ ప్రజలకు రోడ్డు భద్రత నియమాలు వాహనాల నడిపే విధానంపై అవగాహన కల్పించారు.వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీటుబెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. అధిక వేగం, మొబైల్ ఫోన్ ఉపయోగం, తప్పుదారిలో ప్రయాణం వంటి చర్యలు



ప్రమాదాలకు దారి తీస్తాయని హెచ్చరించారు. చిన్నారులకు వాహనం నడిపేందుకు అనుమతి ఇవ్వకూడదని, తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్, హోంగార్డ్ తదితరులు పాల్గొన్నారు.



# లత నవోదయ సైనిక్ స్కూల్ విద్యార్థులకు రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో అద్భుత విజయాలు.

**మందమర్రి, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి ):** మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో జరిగిన తెలంగాణ రాష్ట్రస్థాయి ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్‌లో లత నవోదయ సైనిక్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనపరిచారు. మందమర్రి పట్టణంలోని కృష్ణ గార్డెన్‌లో మాన్య మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు పలు బహుమతులు సాధించి పాఠశాల కీర్తిని ఇనుమడింపజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ లత నాగరాజు మాట్లాడుతూ, తమ పాఠశాలలో విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలను కూడా సమానంగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారని, అలాగే వారిలో క్రమశిక్షణ పెరుగుతుందని ఆయన వివరించారు.బహుమతులు సాధించిన విద్యార్థులను సోమవారం నాడు పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా అభినందించారు. ఈ విజయాలు రానున్న రోజుల్లో మరింత మంది విద్యార్థులను కరాటే వైపు ఆకర్షిస్తాయని పాఠశాల యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేసింది.

# అధిక వోల్టేజ్ ఘటన-దెబ్బతిన్న పరికరాలు

పెంచికల్పేట్ మండలం, ఫిబ్రవరి. 23:ప్రజాజ్యోతి. పెంచికల్ పేట్ మండలం ఎల్లూరు గ్రామంలోని ఎస్సీ వాడలో అధిక విద్యుత్ ప్రవాహం కారణంగా మరోసారి ప్రమాదకర పరిస్థితి ఏర్పడింది. ఇళ్ళల్లో ఉన్న విద్యుత్ మీటర్లు, స్విచ్ బోర్డులు, టీవీలు, మొబైల్ ఫోన్లు, ఫ్రిజ్‌లు తదితర పరికరాలు కాలిపోయాయి. గ్రామస్థులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు సమస్యపై శాశ్వత పరిష్కారం చూపలేదని ఆరోపిస్తున్నారు. ఈ నిర్లక్ష్యమే వరుసగా ఇలాంటి ఘటనలకు



దారితీస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల విద్యుత్ తీగలు తెగి పడిన ప్రాంతాల్లో పెద్ద ప్రమాదం తప్పినప్పటికీ, దుర్గం దేవాజీకి విద్యుత్ షాక్ తగలడం ఆందోళన కలిగిస్తోంది. భవిష్యత్తులో ప్రాణనష్టం సంభవిస్తే బాధ్యత ఎవరిదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

# ప్రపంచ ఆలోచనా దినోత్సవం మందమర్రిలో ఘనంగా నిర్వహణ.

**మందమర్రి, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి ):** స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకుడు లార్డ్ బాడెన్ పావెల్ జయంతి సందర్భంగా ప్రపంచ ఆలోచనా దినోత్సవాన్ని మందమర్రిలోని సింగరేణి హైస్కూల్‌లో ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు.కార్యక్రమంలో మందమర్రి ఏరియా ఎస్ఓ టు జీఎం జీ.ఎల్. ప్రసాద్, డివైపీఎం మహమ్మద్ ఆసిఫ్ లార్డ్ బాడెన్ పావెల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సర్వమత సమ్మేళన ప్రార్థన గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించి స్కౌట్స్ అండ్ గైడ్స్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీ.ఎల్. ప్రసాద్ మాట్లాడుతూ, సాహసమే ఊపిరిగా, సేవే పరమావధిగా మనందరం కలిసి ప్రపంచాన్ని మారుద్దాం, అనే సందేశాన్ని లార్డ్ బాడెన్ పావెల్ ముందుకు తెచ్చారని గుర్తు చేశారు. పిల్లలలో అపారమైన శక్తి ఉందని గ్రహించిన బాడెన్ పావెల్, చిన్నతనం నుండే వారిలో దేశభక్తి, సేవాభావం, క్రమశిక్షణ వంటి విలువలను పెంపొందించడం ద్వారా మెరుగైన సమాజాన్ని నిర్మించవచ్చని విశ్వసించారని, అందుకే స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమాన్ని స్థాపించారని వివరించారు.

# బాడీబిల్డింగ్ పోటీల్లో హెడ్ కానిస్టేబుల్ ధర్మయ్యకు బంగారు పతకం




జైపూర్, ఫిబ్రవరి 23: ప్రజా జ్యోతి: రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్ జైపూర్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ధర్మయ్య బాడీబిల్డింగ్ పోటీల్లో ప్రతిభ కనబర్చి బంగారు పతకం సాధించారు. సైబరాబాద్ కమిషనరేట్‌లో నిర్వహించిన 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ 2026లో 75 కిలోల విభాగంలో పాల్గొన్న ధర్మయ్య తన దృఢ కాయ నిర్మాణం, క్రమశిక్షణతో అద్భుత ప్రదర్శన ఇచ్చి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా డీసీపీ ఏ. భాస్కర్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, సీఐ నవీన్ కుమార్, ఎస్సై రాజశేఖర్‌లు ధర్మయ్యను అభినందించారు. విధుల్లోనే కాకుండా క్రీడల్లోనూ ప్రతిభ కనబర్చడం పోలీస్ శాఖకు గర్వకారణమని వారు పేర్కొన్నారు. ధర్మయ్య విజయంతో జైపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బందిలో ఆనందం వ్యక్తమవుతోంది. క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చని ఆయన నిరూపించారు.

# రాజ్యాంగా విరుద్ధంగా క్యాతనపల్లిలో పాలకుల వికృత క్రీడలు



మంచిర్యాల, 23, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ): మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలో రాజ్యాంగబద్ధంగా జరగాల్సిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికలను అధికార బలంతో అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ ధ్వజమెత్తారు. మెజార్టీ సభ్యుల బలం చూసి వణికిపోతున్న పాలకపక్షం, ప్రభుత్వ యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకొని వికృత క్రీడకు తెరలేపిందని ఆయన నిప్పులు చెరిగారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 కె, 243 యు ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్ణీత సమయానికి, పారదర్శకంగా జరగాలని స్పష్టంగా ఉన్నప్పటికీ అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా మారి చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ, ఫిబ్రవరి 16 న పోలీసు జోక్యం పేరుతో ఎన్నికలను అర్ధాంతరంగా నిలిపివేయడం, అడుగడుగునా ఆటంకాలు సృష్టించడం వెనుక ముమ్మాటికీ రాజకీయ కుట్ర దాగి ఉందని ఆరోపించారు. సభలో అనవసరమైన విరామాలు తీసుకుంటూ సభ్యులను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నం చేయడం చట్టపరమైన ప్రశ్నలకు దారితీస్తుందని హెచ్చరించారు. అహ్మదాబాద్ మున్సిపల్ చట్టం-2006 నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను అధికారులు బేఖాతరు చేయడం అప్రజాస్వామికమని మండిపడ్డారు. స్థానిక ఎన్నికల్లో జాప్యం చేయరాదని, మెజార్టీ పరీక్షను కేవలం సభలోనే నిర్వహించాలని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసినప్పటికీ, ఇక్కడ పాలకుల కనుసన్నల్లో రాజ్యాంగ విరుద్ధమైన చర్యలు సాగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బయట ఒత్తిళ్లు ఉన్నా, గొడవలు జరుగుతున్నా ఎన్నికలను వాయిదా వేయడం రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుందని స్పష్టం చేశారు. ఇటీవల బాల్క సుమన్‌పై పెట్టిన కేసులు, పీటీ వారెంట్లు జారీ చేయడం వంటివి కేవలం రాజకీయ కక్షసాధింపు చర్యలేనని శంకర్ ధ్వజమెత్తారు. అణచివేతతో ఉద్యమ గొంతుకలను నొక్కలేరని, ఇలాంటి బెదిరింపులకు యపడకుండా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చట్టబద్ధంగా పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. క్యాతనపల్లి ప్రజల ఆశయాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అనుమానాలకు తావులేకుండా తక్షణమే ఎన్నిక నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లు చేశారు. చైర్‌పర్సన్ ఎన్నికను వీడియో రికార్డింగ్ సమక్షంలో తక్షణమే నిర్వహించాలని, మెజార్టీ బల నిరూపణను కేవలం సభలోనే (ఫ్లోర్ టెస్ట్) చేపట్టాలన్నారు. ఫిబ్రవరి 16న జరిగిన పోలీసుల అతిజోక్యంపై ఉన్నత స్థాయి న్యాయ విచారణ జరపాలని, మెజార్టీ సభ్యులపై రాజకీయ కక్షతో పెట్టిన అక్రమ కేసులు, ఒత్తిళ్లను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే వరకు, క్యాతనపల్లిలో పాలకుల అరాచకాలను ఎండగట్టే వరకు సిపిఐ విశ్రమించదని కలవేన శంకర్ స్పష్టం చేశారు.

## 1వ వార్డులో విస్తృత పారిశుద్ధ పనులు కౌన్సిలర్ జాడి వినోద్ ఆధ్వర్యంలో ప్రత్యేక శుభ్రత డ్రైవ్



ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి : ఆసిఫాబాద్ 1వ వార్డులో కౌన్సిలర్ జాడి వినోద్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో పారిశుద్ధ పనులు చేపట్టారు. స్థానిక ప్రజల ఆరోగ్యం, శుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ కాలువల శుభ్రపరిచే కార్యక్రమం, చెత్త తొలగింపు, రోడ్లపై పేరుకుపోయిన మురుగును తొలగించే పనులు నిర్వహించారు. వార్డులోని ప్రధాన వీధులు, కాలనీలలో ప్రత్యేక శుభ్రత డ్రైవ్ నిర్వహించారు. పారిశుద్ధ్య సిబ్బంది యంత్రాల సహాయంతో మురుగునీరు నిల్వలను తొలగించారు. దోమల వ్యాప్తి నివారణ కోసం ఫాగింగ్ కార్యక్రమం కూడా చేపట్టారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ జాడి వినోద్ మాట్లాడుతూ, "వార్డు ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రమైన వాతావరణం అవసరం. అందుకే పారిశుద్ధ పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నాం" అని తెలిపారు. ప్రజలు చెత్తను నిర్దిష్ట ప్రదేశాల్లో వేయాలని, శుభ్రత పరిరక్షణలో సహకరించాలని కోరారు. స్థానికులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, వార్డులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.



# మారుమూల గ్రామాలకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలి

కొమరం భీం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి : కొమరం భీమ్ జిల్లాలోని మారుమూల గ్రామాలకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, శిక్షణ ఐ ఎఫ్ ఎస్ అధికారి భార్గవ్ కుమార్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, కాగజ్ నగర్ డివిజన్ అటవీ అధికారి అప్పయ్య లతో కలిసి తహసిల్దార్లు, అటవీ శాఖ అధికారులు, బి ఎస్ ఎన్ ఎల్, ఎయిర్ టెల్, జియో కంపెనీ, టి ఫైబర్ ప్రతినిధులతో సెల్ టవర్ల ఏర్పాటు, ఇంటర్నెట్ సౌకర్యాల కల్పనపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సెల్ టవర్ల నిర్మాణాలు, ఇంటర్నెట్ సదుపాయం కల్పించడానికి అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. బి ఎస్ ఎన్ ఎల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని, ఎయిర్ టెల్, జియో సంస్థలు టవర్ల నిర్మాణాలు, ఇంటర్నెట్ సౌకర్యం కల్పనపై అవసరమైన స్థలం గుర్తింపు, పాలన పరమైన అనుమతులు త్వరగా పొందాలని తెలిపారు. టవర్ల నిర్మాణాల ద్వారా మారుమూల గ్రామాలకు సెల్ సిగ్నల్స్, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# రాష్ట్ర స్థాయిలో రెండు పతకాలు కైవసం చేసుకున్న ధారావత్ ధనుష్

జైపూర్ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి : స్థాయి క్రీడా వేదికపై మంచిర్యాల జిల్లాకు చెందిన ధారావత్ ధనుష్ ప్రతిభ ఔన్నత్యం చాటారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన సీఎం కప్ 2025 బ్యాడ్మింటన్ పోటీల్లో ధనుష్ రెండు విభాగాల్లో మెడల్స్ సాధించి జిల్లా క్రీడా రంగానికి గౌరవం తీసుకొచ్చాడు. జిల్లా స్థాయి పోటీల్లో అగ్రస్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి అర్హత సాధించిన ధనుష్, అక్కడ కూడా సమర్థవంతమైన ఆటతీరు ప్రదర్శించాడు. అండర్ 15 సింగిల్స్ విభాగంలో కాంస్య పతకం కైవసం చేసుకున్న అతడు, అండర్ 17 మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో గుండా అనన్యతో జతకట్టి రజత పతకాన్ని అందుకున్నాడు. వరుస మ్యాచ్‌ల్లో ధైర్యంగా పోరాడుతూ తన ప్రతిభను నిరూపించాడు. ధనుష్, ఎన్టిపిసి సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రాజెక్టులో లో డీజీఎం (ఈ,ఎం)గా పనిచేస్తున్న ధారావత్ పంతుల కుమారుడు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని గరుడ అకాడమీలో కోచ్ నరేందర్ రాజు పర్యవేక్షణలో కఠిన సాధన కొనసాగిస్తున్నాడు. తన శిష్యుడు రెండు పతకాలు సాధించడం పట్ల కోచ్ సంతోషం వ్యక్తం చేస్తూ, జాతీయ స్థాయిలో కూడా రాణించే సామర్థ్యం ఉన్న క్రీడాకారుడని అభిప్రాయపడ్డారు. ధనుష్ విజయంపై జిల్లా క్రీడా వర్గాలు, ప్రజాప్రతినిధులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు. నిరంతర శ్రమ, క్రమశిక్షణ, పట్టుదలతో సాధించిన ఈ డబుల్ విజయం యువ క్రీడాకారులకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.



# జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

**మంచిర్యాల, 23, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి):** నిరుపేద లబ్ధిదారులకు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు చౌక ధరల దుకాణాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం క్రమబద్ధంగా పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్యతో కలిసి జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విజిలెన్స్ కమిటీ సభ్యులు నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ ప్రభుత్వ రేషన్ బియ్యం అర్హులైన లబ్ధిదారులకు చేరేలా సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. 2026 జనవరి నెలలో జిల్లాలోని 2,54,021 రేషన్ కార్డులకు సంబంధించి 7,52,492 యూనిట్లకు గాను 96.30 శాతం మేరకు 4,313 మెట్రిక్ టన్నుల ధాన్యం పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం 100 శాతం రాయితీతో రేషన్ బియ్యం అందిస్తోందని, డీలర్లు అర్హత గల రేషన్ కార్డుదారులకే పంపిణీ చేయాలని ఆదేశించారు. ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తారని హెచ్చరించారు. ఎన్ఫోర్స్మెంట్ యాక్ట్1955లోని 6ఏ సెక్షన్ కింద 13 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లాలో వివిధ కేటగిరీల కింద మొత్తం 423 చౌక ధరల దుకాణాల ద్వారా బియ్యం పంపిణీ జరుగుతోందని



పేర్కొన్నారు. అలాగే, 969 అంగన్వాడీ కేంద్రాలకు 40 మెట్రిక్ టన్నులు, మధ్యాహ్న భోజన పథకం కింద 988 పాఠశాలలకు (1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న 40,759 మంది విద్యార్థులకు) 80 మెట్రిక్ టన్నులు, 112 సంక్షేమ సంస్థలు, వసతి గృహాలకు 320 మెట్రిక్ టన్నుల ధాన్యం సరఫరా చేస్తున్నట్లు వివరించారు. విజిలెన్స్ కమిటీ సభ్యులు సమావేశాలకు తప్పనిసరిగా హాజరై రేషన్ బియ్యం దుర్వినియోగం కాకుండా పర్యవేక్షించాలని, తప్పుదారి పట్టించిన లబ్ధిదారుల రేషన్ కార్డులు రద్దు చేస్తామని తెలిపారు. రేషన్ కార్డుల్లో మరణించిన వారి వివరాలను తొలగించాలని, పాఠశాలలు, వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాల్లో రికార్డులను సక్రమంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి, జిల్లా మేనేజర్, జిల్లా విద్యాధికారి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, గిరిజన అభివృద్ధి శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు, రేషన్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ కనబర్చిన అస్మా

**జన్నారం,ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):** జన్నారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థిని ఆస్మా కరాటే పోటీల్లో రాష్ట్రస్థాయిలో సత్తా చాటింది. 16 ఏళ్ల విభాగంలో (47 కేజీలు) జిల్లా స్థాయి నుంచి ఎంపికై, రాష్ట్రస్థాయిలో మూడో బహుమతి సాధించింది. ఐదువేల రూపాయల నగదు బహుమతితో పాటు గోల్డ్ మెడల్ అందుకున్న ఆస్మాను కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, క్రీడా అధ్యాపకులు కుమారస్వామి,అధ్యాపకులు బాపూరావు, సాయికుమార్, రవీందర్, నాగేశ్వరరావు, మోహన్, దేవేందర్, శశికళ, స్వరూప, కరుణాకర్, శివరాం అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## సేర్ప్ ఆధ్వర్యంలో కిరాణా దుకాణం ఏర్పాటు




**తిర్యాణి ఫిబ్రవరి 23( ప్రజా జ్యోతి):** రొంపల్లి కొలంగూడలో మండల సమైక్య ఐకెపి ౧+ఌా ద్వారా గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని ఆత్రం భీం భాయ్ కి కిరాణా దుకాణం ను సోమవారం సర్పంచ్ సీడం కృష్ణారావు ప్రారంభించారు ఈ సందర్భంగా సీడం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోలం ఆదివాసులు ఆర్థికంగా ఎదగాలని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని మహిళలకు వడ్డీ లేని రుణాలను సైతం మంజూరు చేయడం జరుగుతుందని ఇతర ఆదాయ మార్గాలను మెరుగుపరచుకోవడానికి శ్రీనిధి డబ్బులు కూడా ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఈ యొక్క పథకాలను సద్వినియం చేసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఐకెపి సీసీలు మహిళ సమైక్య సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## పండుగలు మత సామరస్యంతో శాంతియుతంగా జరుపుకోవాలి

## జిల్లా కలెక్టర్ కె.హరిత

**ఆసిఫాబాద్ టౌన్ పబ్రవరి 23 ప్రజా జ్యోతి :** ల్లాలో పండుగలను మత సామరస్యంతో శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలను కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ౡఎటుఆ పండుగ సందర్భంగా శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, శిక్షణ ఐఎఫ్ఎస్ అధికారి భార్గవ్ కుమార్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావుతో కలిసి శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రంజాన్ మాసాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. మసీదుల వద్ద ప్రతిరోజూ పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ప్రార్థన సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ ఎస్ఈకు సూచించారు. అలాగే మసీదుల వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసు శాఖ సమన్వయం చేసుకోవాలని తెలిపారు. జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు పరస్పర గౌరవభావంతో పండుగలను జరుపుకుని మత సామరస్యాన్ని కాపాడాలని కలెక్టర్ కోరారు.






## హంతకులకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వం

**కుల దురహంకారహత్యలను రాష్ట్ర ప్రభుత్వం అరికట్టాలిలి**

**సర్పంచ్ ని అరెస్టు చేయాలి**

**కేసు పై నిర్లక్ష్యం వహించిన ఎస్సై సీఐలపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**వాంకిడి, ఫిబ్రవరి 23( ప్రజా జ్యోతి ):** నగర్ కర్నూల్ జిల్లా కుమ్మర గ్రామం లో జరిగిన కుల దురహంకర హత్యనూ నిరసిస్తూ కొమరం భీం జిల్లా అంబేద్కర్ చౌక్ వద్ద కుల దురహంకార దిష్టి బొమ్మను డివైఎఫ్ఐ, కెవిపిఎస్, టీవీజిఎస్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దగ్ధం చేశారు, అనంతరం డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కుల దురహంకార హత్యలను అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని అన్నారు, దీనికి నిదర్శనం నాగర్ కర్నూల్ ఘటనని అన్నారు, దైవదర్శనానికి వెళ్లిన కీర్తి అనే మహిళ తన రెండు నెలల బాబు మరియు తమ్ముడు తో సహా దర్శనానికి వెళ్లే దర్శనానికి టికెట్ తీసుకొని రావాలి అని అన్నారు టికెట్ ఇవ్వండి డబ్బులు ఇస్తామని కీర్తి అడగటం తో అక్కడ ఉన్నటువంటి పెత్తందారులు రెడ్డి కులస్తులు మహిళా ని చూడకుండా ఆమెని అపహ పదజాలంతో దూషించి తన తమ్ముడిని గదిలో బంధించి రెండు నెలల పసికందును కాలితో తన్నడంతో మరణించడం జరిగింది,మరణించిన చిన్నారి కుటుంబాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు స్థానిక సర్పంచ్ పై కేసు నమోదు చేయాలి అని అన్నారు, కేసుపై నిర్లక్ష్యం వహించిన సబ్ ఇన్స్పెక్టర్ మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

## సేర్ప్ ఆధ్వర్యంలో కిరాణా దుకాణం ఏర్పాటు

**తిర్యాణి ఫిబ్రవరి 23( ప్రజా జ్యోతి):** రొంపల్లి కొలంగూడలో మండల సమైక్య ఐకెపి ౧+ఌా ద్వారా గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని ఆత్రం భీం భాయ్ కి కిరాణా దుకాణం ను సోమవారం సర్పంచ్ సీడం కృష్ణారావు ప్రారంభించారు ఈ సందర్భంగా సీడం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోలం ఆదివాసులు ఆర్థికంగా ఎదగాలని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని మహిళలకు వడ్డీ లేని రుణాలను సైతం మంజూరు చేయడం జరుగుతుందని ఇతర ఆదాయ మార్గాలను మెరుగుపరచుకోవడానికి శ్రీనిధి డబ్బులు కూడా ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఈ యొక్క పథకాలను సద్వినియం చేసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఐకెపి సీసీలు మహిళ సమైక్య సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# దండేపల్లి భవిత కేంద్రంలో ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**-దివ్యాంగులు ఆత్మన్యూనత వీడాలి:ఎంఈఓ రాజు**

**దండేపల్లి,ఫిబ్రవరి23 (ప్రజాజ్యోతి):** శారీరక, మానసిక వైకల్యం అనేది ప్రతిభకు అడ్డంకి కాదని, దివ్యాంగ విద్యార్థులు ఏ విషయంలోనూ ఆత్మన్యూనతా భావానికి గురికావద్దని మండల విద్యాధికారి (ఎంఈఓ) రాజు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని భవిత ( ఐఈఆర్సి ) కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండగా ప్రభుత్వం.. అండగా విద్యాశాఖ దివ్యాంగ పిల్లల సర్వతోముఖాభివృద్ధికి విద్యాశాఖతో పాటు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంఈఓ పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ అభివృద్ధి పథకాలను, రాయితీలను విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నారుల్లోని ప్రత్యేక నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన భవిత కేంద్రం నిర్వాహకులను, ఉత్సాహంగా పాల్గొన్న తల్లిదండ్రులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సౌజన్య, ఉపాధ్యాయులు సునీత, దుర్గ భవాని, ఫిజియోథెరపీ



వైద్యులు డాక్టర్ అజయ్ కుమార్, అంగన్‌వాడీ టీచర్ అనసూయ తదితరులు పాల్గొన్నారు. భవిత కేంద్రం నిర్వాహకులు సునీల్ కుమార్, సౌజన్య ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో దివ్యాంగ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఉత్పత్తి లక్ష్యాలు సాధనలో రాజీ లేదు

**జైపూర్, ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి ):** ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను కచ్చితంగా సాధించడంతో పాటు భద్రతా ప్రమాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించవద్దని శ్రీరాంపూర్ డివిజన్ జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ స్పష్టం చేశారు. సోమవారం శ్రీరాంపూర్ "విజన్‌లోని ఐకే-1ఏ, ఓసీ ప్రాజెక్టుల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. రోజువారీ ఉత్పత్తి మరియు రవాణా లక్ష్యాలను అధిగమించేలా సమన్వయంతో పని చేయాలని సూచించారు. భూగర్భ గనుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, గనుల జీవితకాలం పెరగాలంటే ప్రతి ఉద్యోగి తన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలన్నారు. 202526 ఆర్థిక సంవత్సరానికి నిర్ణయించిన 2.4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని అందరూ కలిసికట్టుగా సాధించాలని పిలుపునిచ్చారు. అలాగే ఇందారం ఉపరితల గనికి కేటాయించిన 1.5 లక్షల



టన్నుల లక్ష్యాన్ని చేరుకోవడానికి అధికారులు, కార్మికులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. పనితీరు మెరుగుపర్చేందుకు సాంకేతిక వినియోగం, సమయపాలన, భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో ఇందారం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ. వెంకటేశ్వర రెడ్డి, గని మేనేజర్లు నాగన్న, శంకర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రామకృష్ణారావు, అదనపు మేనేజర్ కదాసి శ్రీనివాస్, గని రక్షణాధికారి లక్కాకుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్‌లో ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు

**జిల్లా ఎస్పీ నితిక పంత్ హెచ్చరిక**

**ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లాలో ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ మరియు మైనర్ డ్రైవింగ్ వంటి చట్ట విరుద్ధ చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ నితిక పంత్ హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే సంబంధిత వాహన యజమానిపై కూడా కేసు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. వాహన యజమానులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. మైనర్ డ్రైవింగ్ కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికంగా ఉంటాయని, అలాంటి ఘటనలు వాహన యజమానితో పాటు ఇతరులకు కూడా నష్టం కలిగిస్తాయని తెలిపారు. లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం, నంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడపడం, నంబర్ ప్లేట్ దాచడం లేదా తప్పుడు నంబర్లు అమర్చడం వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొందరు వాహనదారులు గుర్తించలేని ఫ్యాన్సీ డిజైన్ నంబర్లు ఉపయోగిస్తున్నారని పేర్కొంటూ, అన్ని వాహనాల నంబర్ ప్లేట్లు నిబంధనలకు అనుగుణంగా ఉండాలని సూచించారు. రాంగ్ సైడ్ పార్కింగ్, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, ఓవర్‌లోడింగ్ వంటి ఉల్లంఘనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ప్రజల భద్రత దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా నిరంతర తనిఖీలు నిర్వహిస్తామని ఎస్పీ తెలిపారు.





# విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలి

**జైపూర్ ఫిబ్రవరి 23: ప్రజా జ్యోతి :** విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. చెన్నూర్ పట్టణ కేంద్రంలో సోమవారం పి డి ఎస్ యు ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థుల సమావేశంలో మేరకు తీర్మానం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు సికిందర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, ప్రస్తుత అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆ హామీని నిలబెట్టుకోవాలని కోరారు. విద్యాభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయించడం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు.విద్యారంగానికి తగిన ప్రాధాన్యం ఇవ్వకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని నాయకులు హెచ్చరించారు. డిమాండ్లు:విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాలి.ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ విద్యార్థులకు సొంత భవనాలు నిర్మించాలి.పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అవినాష్, సురేష్, రాజు, కవిత, కీర్తన, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# హిరపూర్ ప్రజలకు శుభవార్త..

# గ్రామంలోనే రేషన్ పంపిణీ

**కౌన్సిలర్ సాలం బిన్ అహ్మద్ కృషితో సమస్య పరిష్కారం**

**ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ పట్టణ లోని హిరపూర్ గ్రామ ప్రజల చిరకాల వాంఛ నెరవేరనుంది. రేషన్ సరుకుల కోసం కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సిన అవసరం లేకుండా, వచ్చే మార్చి నెల నుంచి గ్రామంలోనే రేషన్ పంపిణీ చేపట్టేందుకు అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం హిరపూర్ గ్రామస్థులు రేషన్ కోసం 2 నుంచి 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆసిఫాబాద్‌కు వెళ్లాల్సి వస్తోంది. ముఖ్యంగా వర్షాకాలంలో ఈ ప్రయాణం వృద్ధులు, మహిళలకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోంది. ఈ సమస్య పరిష్కారం కోసం సోమవారం 9వ వార్డు కౌన్సిలర్ సాలం బిన్ అహ్మద్ ఆధ్వర్యంలో గ్రామస్థులు ఎంఆర్ఓ రియాజ్‌కు వినతిపత్రం సమర్పించారు. ప్రజల విజ్ఞప్తిపై ఎంఆర్ఓ రియాజ్ తక్షణమే స్పందించారు. సంబంధిత రేషన్ డీలర్ రావుల పాండురంగను పిలిపించి చర్చించారు. మార్చి నెల నుంచి హిరపూర్ గ్రామంలోనే రేషన్ సరుకులు అందేలా చర్యలు తీసుకోవాలని డీలర్‌ను ఆదేశిస్తూ హామీ ఇచ్చారు. తమ సమస్యకు పరిష్కారం లభించడంతో హిరపూర్ గ్రామ ప్రజలు ఎంఆర్ఓ రియాజ్‌కు, కృషి చేసిన కౌన్సిలర్ సాలం బిన్ అహ్మద్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్ చేసే వారిపై చట్టపరమైన చర్యలు

**జిల్లా ఎస్పీ నితిక పంత్**



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):** త్రిబుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ మరియు మైనర్ డ్రైవింగ్ చేయటం నిషేధమని, మైనర్ వాహనం నడిపి పట్టుబడిన సందర్భాల్లో వాహన యజమానిపై కూడా కేసు నమోదు చేయబడుతుందని జిల్లా ఎస్పీ నితిక పంత్ హెచ్చరించారు. వాహన యజమానులు మైనర్ వ్యక్తులకు వాహనాలు ఇవ్వరాదని, మైనర్ వాహనం నడిపినప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ ప్రమాదాలు వాహన యజమానితో పాటు ఇతర వ్యక్తులకు కూడా నష్టం కలిగించే అవకాశముందని, కాబట్టి మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఎస్పీ సూచించారు. అలాగే, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం, నంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడపడం, నంబర్ ప్లేట్ దాచడం లేదా తప్పుడు నంబర్లు ఏర్పాటు చేయడం, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా శబ్ద కాలుష్యాన్ని సృష్టించే విధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను కలిగి ఉన్న వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొందరు వాహనదారులు నంబర్ గుర్తించలేని ఫ్యాన్సీ డిజైన్ లేదా తప్పుడు నంబర్లు ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. వీలైనంత త్వరగా అన్ని వాహనాల నంబర్ ప్లేట్లను నిబంధనలకు అనుగుణంగా సరిగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా, రాంగ్ సైడ్ పార్కింగ్, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, బాధ్యతారాహిత్యంగా ఓవర్ లోడెడ్ వాహనాలు నడపడం వంటి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ తెలిపారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు మరియు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ ధరించాలి, ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రజ భద్రత కొరకు జిల్లా వ్యాప్తంగా నిరంతర తనిఖీలు చేపడతామని తెలిపారు.

# పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలి



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):** కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నితిక పంత్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదుదారుల సమస్యలను విని, వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత డిఎస్పీ,ఎఎస్పీ, సర్కిల్ ఇన్స్పెక్టర్ లతో ఫోన్ లో ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని, బాధితులు, సమస్యలు ఉన్నవారు ప్రజావాణి కార్యక్రమం ను సద్వినియోగం చేసుకోవాలి

# డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల వద్ద సమస్యలు పరిష్కరించాలి



**రామకృష్ణాపూర్,ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి):** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల వద్ద నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని లబ్ధిదారులు సోమవారం మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. సుమారు 200 మంది లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించి నాలుగు నెలలు గడిచినా త్రాగునీరు, మంచినీటి సౌకర్యం అందుబాటులో లేకపోవడంతో ఇండ్లలోకి వెళ్లలేకపోతున్నట్లు తెలిపారు. నీటి కోసం నాలుగు కమర్షియల్ మీటర్లు ఏర్పాటు చేయాలని కోరారు. అంతర్గత సీసీ రోడ్లు లేకపోవడం, ఖాళీ ఇండ్లలో అల్లరి మూకలు అద్దాలు పగలగొట్టడం, మందుబాబుల అడ్డాగా మారడం వంటి సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. రాత్రిపూట పోలీసు నిఘా ఏర్పాటు చేసి, పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించాలని లబ్ధిదారులు కోరారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు దండు సదానందం, మేడపట్ల సతీష్, బిసా శ్రీనివాస్, కారుకూరి శ్రీనివాస్, మారపల్లి నరేష్, పటేల్ నరసమ్మ, ఆకునూరి ఎల్లాబాయ్, దొంగరి మాధవి, గడ్డం ప్రభ, నల్ల సరిత, పాల్తి సౌజన్య, సత్యవతి తదితరులు పాల్గొన్నారు



# పదవ తరగతి స్పెషల్ క్లాస్ విద్యార్థులకు టిఫిన్స్.

**చింతలమానెపల్లి : ఫిబ్రవరి 23,(ప్రజాజ్యోతి ).ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఉన్నందున విద్యార్థులు ఉదయం 7 గంటలకే ఇంటి నుంచి పాఠశాలకు బయలు చేరుతున్నారు. ఆ సమయంలో విద్యార్థులు ఇంటి వద్ద నుంచి ఏమితినకుండా వచ్చి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఆకలితో ఉండటాన్ని చూసి డబ్బా గ్రామ సర్పంచ్ సంతోష్ డోంగ్రి స్పెషల్ క్లాస్ కు హాజరవుతున్న పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులునిర్వహించిన రోజులలో,రోజు ఉదయం 8 గంటలకు టిఫిన్స్ పెట్టడం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవరాజ్, నాయకులు బండ శేఖర్ యాదవ్, దుర్గం రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# క్విజ్ పోటీల్లో ద్వారక పాఠశాల జోరు

**దండేపల్లి, ఫిబ్రవరి23 (ప్రజాజ్యోతి) :** విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు నిర్వహించిన క్విజ్ పోటీలు ఉత్సాహంగా సాగాయి. మండలంలోని ద్వారక కాంప్లెక్స్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రాథమిక స్థాయి విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో కాంప్లెక్స్ పరిధిలోని 11 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని తమ మేధస్సుకు పదును పెట్టారు. మొత్తం మూడు విభాగాల్లో సాగిన ఈ పోటీల్లో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు తడుముకోకుండా సమాధానాలు చెబుతూ సత్తా చాటారు. తుది ఫలితాల్లో ద్వారక ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, మాదాపూర్ పాఠశాల ద్వితీయ, శ్రీరాములపల్లి పాఠశాల తృతీయ స్థానాల్లో నిలిచాయి. దొరగారిపల్లి పాఠశాల విద్యార్థులు కన్సోలేషన్ బహుమతిని గెలుచుకున్నారు. విజేతలకు జిల్లా సెక్టోరియల్ అధికారి విజయలక్ష్మి, జిల్లా పరిశీలన బృందం సభ్యులు చక్రవర్తి, ఎంఈఓ రాజు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చిన్ననరసయ్య చేతుల మీదుగా బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో క్విజ్ మాస్టర్‌గా సీఆర్పీ సురేందర్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విజేతలను ఉపాధ్యాయ బృందం అభినందించింది. విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచుతాయని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి ఇవి దోహదపడతాయని పేర్కొన్నారు.

# కౌన్సిలర్ రద్దు పై కోర్టు స్టే కు కృషి చేస్తా..గుండ స్నేహకు కేటీఆర్ హామీ



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):** ఇటీవల జరిగిన ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఎన్నికలలో విప్ ధిక్కరించి బిఆర్ఎస్ కు మద్దతుగా నిలిచారని కౌన్సిలర్ సభ్యత్వాన్ని రద్దు చేసిన నేపథ్యంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మితో కలిసి హైదరాబాద్ లోని కేటీఆర్ క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో పరిస్థితిని ఆయనకు వివరించామని కేటీఆర్ మాట్లాడుతూ కౌన్సిలర్ పదవికి ఎటువంటి డోకా లేదని హామీ ఇచ్చినట్లు గుండ శ్యామ్ దంపతులు తెలిపారు. తన వ్యక్తిగత లాయర్ తో మాట్లాడి వారం రోజుల్లోపు కౌన్సిలర్ రద్దు పై స్టే వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపినట్లు వివరించారు. ఎమ్మెల్యే కోవలక్ష్మితో కలిసి పని చేయాలని సూచించడంతో పాటు రానున్న రోజుల్లో తమ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. తిర్యాని బీఆర్ఎస్ నాయకుడు జగదీష్ పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నిబంధనలు పాటించండి ప్రాణాలను కాపాడండి

**మంచిర్యాల, 23, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి):** “అరైవ్అలైవ్” దశ2 రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల ప్రాణరక్షణ లక్ష్యంగా “అరైవ్అలైవ్” దశ2 రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు మంచిర్యాల, పెద్దపల్లి జోన్లలో పోలీస్ శాఖ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించింది. ఖఈ సందర్భంగా ఓవర్‌టేకింగ్ నిబంధనలు, రాంగ్ రూట్ డ్రైవింగ్ నివారణ, రహదారులపై ట్రాఫిక్ లైన్ల పాటింపు (లేన్ క్రమశిక్షణ)పై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ప్రస్తుతం జరుగుతున్న అనేక రోడ్డు ప్రమాదాలు నిర్లక్ష్య డ్రైవింగ్, తప్పు మార్గంలో ప్రయాణం, లేన్ నిబంధనల ఉల్లంఘనల వల్లనే జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. రహదారి భద్రత ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు. ఓవర్‌టేకింగ్ విషయంలో కేవలం కుడివైపు నుంచే దాటాలని, ఎడమవైపు నుంచి ఓవర్‌టేకింగ్ చేయడం నిబంధనలకు విరుద్ధమని వివరించారు. ముందున్న వాహనాన్ని దాటే ముందు స్పష్టమైన దృశ్యం, తగినంత స్థలం, అవసరమైన భద్రతా జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అదే విధంగా రాంగ్ రూట్ డ్రైవింగ్ అంటే ఎదురుగా వచ్చే



వాహనాల దిశకు వ్యతిరేకంగా వాహనం నడపడం తీవ్రమైన నేరమని, దీనివల్ల ప్రమాదాలు అధికంగా సంభవిస్తున్నాయని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ట్రాఫిక్ లైన్ల పాటింపు అంశంలో సాలిడ్ వైట్ లైన్ ఉన్న ప్రాంతాల్లో లేన్ దాటకూడదని, బ్రోకెన్ వైట్ లైన్ ఉన్న చోట మాత్రమే జాగ్రత్తగా ఓవర్‌టేకింగ్ చేయాలని సూచించారు. లేన్ క్రమశిక్షణ పాటిస్తే ట్రాఫిక్ సాఫీగా సాగి ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయన్నారు. ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించి, బాధ్యతాయుతంగా వాహనాలు నడిపి, సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# కుల దురహంకారహత్యలను రాష్ట్ర ప్రభుత్వం అరికట్టాలి

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):** నగర్ కర్నూల్ జిల్లా కుమ్మర గ్రామం లో జరిగిన కుల దురహంకర హత్యనూ నిరసిస్తూ కొమరం భీం జిల్లా అంబేద్కర్ చౌక్ వద్ద కుల దురహాంకార దిష్టి బొమ్మను డివైఎఫ్ఐ, కెవిపిఎస్, టిఏజిఎస్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. అనంతరం డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కుల దూరహంకార హత్యలను అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని ఆరోపించారు. దీనికి నిదర్శనం నాగర్ కర్నూల్ ఘటనని అన్నారు. దైవదర్శనానికి వెళ్లిన కీర్తి అనే మహిళ తన రెండు నెలల బాబు మరియు తమ్ముడు తో సహా దర్శనానికి వెళ్తే దర్శనానికి టికెట్ తీసుకొని రావాలి అని అన్నారు. టికెట్ ఇవ్వండి డబ్బులు ఇస్తామని కీర్తి అడగటం తో అక్కడ ఉన్నటువంటి పెత్తందారులు రెడ్డి కులాస్తులు మహిళా ని చూడకుండా ఆమెని అపహ పదజాలంతో దూషించి తన తమ్ముడిని గదిలో బంధించి రెండు నెలల పసికందును కాలితో తన్నడంతో మరణించడం జరిగిందని తెలిపారు.మరణించిన చిన్నారి కుటుంబాన్ని ఆదుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సర్పంచ్ పై



కేసు నమోదు చేయాలని అన్నారు. కేసుపై నిర్లక్ష్యం వహించిన సబ్ ఇన్స్పెక్టర్ మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిరసనలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గేడం టీకానంద్ టిఎజిఎస్ అధ్యక్షురాలు కోరేంగ మాలశ్రీ , డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం నిఖిల్ కెవిపిఎస్ జిల్లా నాయకులు వడ్లూరీ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## తీరునున్న దిందా గ్రామస్తుల చిరకాల స్వప్నం...

**చింతల మానేపల్లి :ఫిబ్రవరి 23,(ప్రజాజ్యోతి ):** బీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం దిందా గ్రామ శివారులో గల వాగుపై రూ.5 కోట్ల అంచనాతో మంజూరైన వంతెన నిర్మాణం సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు చొరవ మేరకు శరవేగంగా సాగుతున్నది. ఈ రోజు బ్రిడ్జి సైట్ ను సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబుపరిశీలించారు, కాంట్రాక్టర్లకు, అధికారులకు పలు సూచనలుచేశారు.నాణ్యతలో ఎక్కడా రాజీ పడకుండా, అప్రోచ్ రోడ్ పై కూడా సీసీ రోడ్డు వేయాలని తెలియజేశారు. వంతెన నిర్మాణంతో దిందా గ్రామస్తుల చిరకాల స్వప్నం తీరనున్నదని, అలాగే ఆర్ అండ్ బి రోడ్ నుంచి దిందా గ్రామం వరకు బీటీ రెన్యువల్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు..దిందా గ్రామస్తులు ఎదుర్కొంటున్న పోడు భూముల సమస్యలను ఉన్నతాధికారులు మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



# కౌన్సిలర్ పదవికి ఎటువంటి డోకా లేదు, వ్యక్తిగత లాయర్ ద్వారా చర్యలు

**కేరమేరి పిబ్రవరి 23ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ మున్సిపాలిటీ కౌన్సిలర్ రద్దుపై స్టే పొందేందుకు కృషి చేస్తానని కే . టీ . రమ రావు హామీ ఇచ్చారు. ఇటీవల మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పక్షానికి మద్దతుగా నిలిచిన కౌన్సిలర్ సభ్యత్వాన్ని రద్దు చేసిన నేపథ్యంలో ఈ హామీ ఇచ్చినట్టు సమాచారం. కౌన్సిలర్ దంపతులు తెలిపారు, అసిఫాబాద్ ఎమ్మెల్యే కొవ లక్ష్మి గారితో కలిసి హైదరాబాద్ లోని కేటీఆర్ కార్యాలయంలో



సమావేశమయ్యారు. సమావేశంలో మున్సిపాలిటీలోని పరిస్థితులను వివరించిన వారు, కేటీఆర్ కౌన్సిలర్ పదవికి ఎటువంటి డోకా లేదని, వారం రోజుల్లో స్టే పొందే విధంగా తన వ్యక్తిగత లాయర్ ద్వారా కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా, ఎమ్మెల్యే కోవలక్ష్మి గారితో కలిసి పని చేయాలని, రాబోయే రోజుల్లో పార్టీ లో సముచిత స్థానం కల్పిస్తామని కూడా కేటీఆర్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో తిర్యాని బిఆర్ఎస్ నాయకుడు జగదీష్ కూడా పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల శ్రేయస్సు కోసం సంఘం కృషి చేయాలి



గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

**ఆసిఫాబాద్,ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా పాలనా అధికారి కార్యాలయంలో టీఎస్–టిడబ్ల్యూటియు టిఎస్–టిడబ్ల్యుటియు గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. జిల్లా కలెక్టర్ కే. హరిత క్యాలెండర్‌ను ఆవిష్కరించగా, ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మాట్ సంఘం డైరీని ఆవిష్కరించారు.మారుమూల ప్రాంతాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల శ్రేయస్సు కోసం సంఘం కృషి చేయాలని, వారి సమస్యల పరిష్కారానికి తన వంతు మద్దతు ఉంటుందని కలెక్టర్ తెలిపారు. 1983లో ప్రారంభమైన ఈ సంఘం గిరిజన సంక్షేమ శాఖ ఉద్యోగులకు మాతృ సంఘం వంటిదని ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మాట్ చెప్పారు. సమస్యల పోరాటం: కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ ఉపాధ్యాయుల (సిఆర్‌టి) సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని సంఘం జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రవీందర్ వివరించారు.

# సార్సాల గ్రామంలో లబ్ధిదారుల ఆగ్రహం

**ఆసిఫాబాద్ టౌన్ పిబ్రవరి 23 ప్రజా జ్యోతి :** గ్రామానికి చెందిన లబ్ధిదారులు సోమవారం జిల్లా కలెక్టర్ హరిత వద్ద వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ మంజూరు పొందిన ఇందిరమ్మ ఇళ్లను నిర్మించకుండా అటవీ శాఖ అధికారులు తమను వేధిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. లబ్ధిదారుల ప్రకారం, ఇండ్లకు మంజూరు పొందినప్పటికీ రెండురోజుల కంటే ఎక్కువ కాలం గడిచినా, నిర్మాణానికి అనుమతులు ఇచ్చకుండా అడ్డుపడుతున్నారు. “గత 50 ఏళ్లుగా సార్సాల గ్రామంలో మా నివాసం ఉంది. ఇప్పటివరకు ఇలాంటి సమస్యలు ఎదురైనవి లేవు. ఇప్పుడు ఫారెస్ట్ అధికారులు అటవీ భూముల అనుమతుల కారణంగా ఇండ్లు నిర్మించనివ్వడం మాకు అసహనం కలిగిస్తోంది“ అని వారు తెలిపారు. వారు కలెక్టర్ హరితను ఈ సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలని, తమకు న్యాయం చేకూర్చాలని కోరారు

# అక్రమంగా కరెంట్ లైన్ కు బైండింగ్ వైర్ చాపి ఉండడం తో మృతి చెందిన అటవీ జంతువు నీలుగాయి

**పంచుల సమక్షంలో వెటర్నరీ అసిస్టెంట్ ఆధ్వర్యంలో శవ పంచనామా చేసి దహనం**

**వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 తో పాటు విద్యుత్ చట్టం హ2003 ప్రకారం కేసు నమోదు**

**పై కేసులో ఎంతటివారు ఉన్న ఉపేక్షించేది లేదు. పెంచికల్పేట్ అటవీ క్షేత్రధికారి ఎం.అనిల్ కుమార్**



ఫిబ్రవరి 23, సిర్పూర్ (టి) నియోజకవర్గం. ప్రజా జ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజకవర్గంలోని పెంచికల్పేట్ అటవీ క్షేత్రాధికారి తెలిపిన వివరాల ప్రకారం కరెంట్ తీగలకు బలై అడవి జంతువు నీలుగాయి మృతి చెందిన విషయం నిన్న రాత్రి అందిన నమ్మదగిన సమాచారం మేరకు పెంచికల్పేట్ మండలం కోయ చిచ్చుల నుండి అగర్ కూడా గ్రామంనకు వెళ్ళు విద్యుత్ లైన్ వెంబడి రాత్రి 11 గంటల నుండి 2 గంటల వరకు విద్యుత్ సిబ్బంది తనిఖీలు నిర్వహించే క్రమంలో చీకటి ఉండడంతో ఈరోజు 23/2/ 26 సోమవారం ఉదయం విద్యుత్ సిబ్బంది తో ఫారెస్ట్ సిబ్బంది కలిసి సమీక్షంగా పరిశీలించగా ఎల్లూరు గ్రామ శివారు (నీలగిరి ప్లాంటేషన్ ఏరియా)లో అక్రమ కరెంటు తీగలు వేసినట్లు ఆనవాళ్లు దొరకడంతో క్షుణంగా తనకి చేసిన పిదప అక్కడ దాదాపు 400 మీటర్ల పొడవున అక్రమంగా కరెంటు లైన్ నుండి బైండింగ్ వైర్ చాపి ఉండడంతో పట్టి విద్యుత్ తీగల వద్ద ఒక (మగ) నీరుగాయి చనిపోయి ఉండడం గమనించిన విద్యుత్ అటవీ సిబ్బంది. ఈ ప్రాంతం పూర్తిగా రెవెన్యూ లో ఉండడంతో ఎఫ్ఆర్ఓ అనిల్ కుమార్ పెంచికల్పేట్ పోలీసులకు సమాచారం అందించి ఘటన స్థలానికి చేరుకున్నారు. పంచుల సమక్షంలో పెంచికలపేట్ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి. రాకేష్ ఆధ్వర్యంలో శవ పంచనామ నిర్వహించి దహనం చేశామని ఎఫ్ఆర్ఓ అనిల్ కుమార్ తెలిపారు. అనంతరం అటవీ క్షేత్రాధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ... కరెంట్ తీగలు అమర్చి వన్యప్రాణి అటవీ జంతువు నీలుగాయి మృతికి కారణమైన ఎంతటి వారై ఉన్న అట్టి వారిని ఉపాక్షించేది లేదని అన్నారు. ప్రస్తుతం వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 దీంతో పాటు విద్యుత్ చట్టం 2003 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎఫ్ఆర్ ఓ, ఎం.అనిల్ కుమార్ తెలిపారు.

# నాణ్యతకు పెట్టింది పేరు సింగరేణి బొగ్గు




మంచిర్యాల, 23, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ): దేశంలోనే విశ్వసనీయతకు, నాణ్యతకు గుర్తింపుగా నిలిచిన సింగరేణి బొగ్గుకు మార్కెట్లో డిమాండ్ ఎప్పటికప్పుడు పెరుగుతోందని సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ అన్నారు. బొగ్గు పరిశ్రమలో మార్కెట్ నుంచి వస్తున్న నూతన సవాళ్లను దృష్టిలో పెట్టుకొని, కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా నాణ్యతను మరింత మెరుగుపర్చే దిశగా గోదావరిఖని ఇల్లందు క్లబ్‌లో రామగుండం రీజన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కోల్ మార్కెటింగ్ సీనారియో, బొగ్గు నాణ్యత, సరఫరా వ్యవస్థ, రవాణా విధానాలు, రాబోయే రోజుల్లో ఎదురయ్యే సవాళ్లపై సింగరేణి మార్కెటింగ్, క్వాలిటీ విభాగాల ఉన్నతాధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా వివరించారు. దేశవ్యాప్తంగా ఉన్న విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలకు అవసరమైన బొగ్గును సమయానికి సరఫరా చేయడంలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తోందని డైరెక్టర్ ఆపరేషన్స్ అన్నారు. కస్టమర్లను ఏ విధంగా సంతృప్తిపరచాలి, సంస్థ అభివృద్ధి ఏ దిశగా సాగాలన్న అంశాలపై స్పష్టమైన అవగాహన ప్రతి ఉద్యోగికి అవసరమని తెలిపారు. ఉన్నతాధికారుల నుంచి క్షేత్రస్థాయిలో పనిచేసే ఉద్యోగి వరకూ బొగ్గు నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ప్రస్తుతం రామగుండం రీజన్‌లో కస్టమర్లు బొగ్గు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని, మార్కెట్‌ను కాపాడుకుంటూ 100 శాతం గ్రేడ్ సాటిస్‌ఫాక్షన్ సాధించేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి జి.యం క్వాలిటీ (కార్పొరేట్) రవికుమార్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) అండ్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న జాదవ్, జి.యం మార్కెటింగ్ అండ్ కోఆర్డినేషన్ తాడబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే జి.ఎం క్వాలిటీ (ఆర్జీ రీజన్) పి.వీరభద్ర రావు, ఆర్జీ1, 2, 3, ఏఎల్పీ ప్రాంతాల జి.ఎంలు లలిత్ కుమార్, బి.వెంకటయ్య, మధుసూదన్, నాగేశ్వరావు సహా వివిధ విభాగాల ఉన్నతాధికారులు, ఏరియా అధికారులు పాల్గొన్నారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన బొగ్గు సరఫరా కొనసాగించడమే సింగరేణి ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు.

# కక్షసాధింపుతో ఎన్నికల కాలయాపన చేస్తున్నారు - పట్టణ బిఆర్ఎస్ నాయకులు ఆరోపణ.

మందమర్రి,ఫిబ్రవరి23 (ప్రజాజ్యోతి): క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడుతోందని బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. మందమర్రి పట్టణంలోని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయంలో సోమవారం పట్టణ బిఆర్ఎస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు బడికెల సంపత్, మద్ది శంకర్, ఓ.రాజశేఖర్, రామాదేవి మాట్లాడారు.క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికలలో ప్రజా తీర్పు కాదని, నిర్బంధాలతో మంత్రి వివేక్ పాలన సాగిస్తున్నారని వారు ధ్వజమెత్తారు.భయానక వాతావరణం సృష్టించి కౌన్సిలర్లను డబ్బులతో కొనే ప్రయత్నం చేస్తున్న మంత్రి వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు.ఉద్యమ నాయకుడిపై అక్రమ కేసులు నమోదు చేసి జైల్లో పెట్టి ఇబ్బందులు సృష్టించడం కక్షసాధింపు తప్ప మరొకటి కాదని నాయకులు ప్రశ్నించారు. కేర్ ఆఫ్ అడ్రస్ కూడా లేని కాంగ్రెస్ వ్యక్తులు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై తప్పుడు ఆరోపణలు చేయడం వెంటనే ఆపాలని హెచ్చరించారు.పట్టణంలో వారం రోజులుగా తాగునీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రోడ్లు సదుపాయాలు కూడా అధ్వాన్నంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఎన్నికల వ్యూహాలు పన్నే ముందు ఇలాంటి ప్రాథమిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



# సింగరేణి ఆర్‌జి-2 ఏరియా సందర్శించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకన్న జాదవ్

మంచిర్యాల, 23, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ): సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ వెంకన్న జాదవ్ సోమవారం ఆర్‌జి-2 ఏరియాను సందర్శించారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ఆయనకు సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ జీఎం (క్వాలిటీ) రవి కుమార్, జీఎం (మార్కెటింగ్ & కోఆర్డినేషన్) తాడబోయిన శ్రీనివాస్, డీజీఎం (మార్కెటింగ్) సురేందర్ రాజు, ఎస్వోటు జీఎం మాలోత్ రాముడు, డీజీఎం (క్వాలిటీ) సుభాష్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ హరిజన్, మేనేజర్ భరత్ కుమార్ పాల్గొన్నారు.

# గ్రావెల్ రోడ్డు ప్రారంభం



ఆసిఫాబాద్, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి): గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలోని అభివృద్ధి రాబోయే కాలంలో కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని,దహేగాం మండలంలోని ఐనం నుండి పోలంపెల్లి వరకు సిర్పూర్ మాజీ శాసనసభ్యులు కోనేరు కోనప్ప ఆదేశాల మేరకు గ్రావెల్ రోడ్డును ప్రారంభించినట్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు. మాజీ ఎంపీపీ కంభాగౌని సులోచన-సంతోష్ గౌడ్, సర్పంచ్ వెల్మల ప్రశాంత్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్,మాజీ సర్పంచులు, దహేగాం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఇబ్బందులు నివారించేందుకు గ్రామంలో తక్షణమే చర్యలు

ఆసిఫాబాద్ టౌన్ పిబ్రవరి 23 ప్రజా జ్యోతి : రెండవ వాడలో ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజ్ సమస్యను గుర్తించిన గ్రామ ఉపసర్పంచ్ లహుకుమార్ తక్షణమే చర్యలు చేపట్టారు. స్థానికులు పేర్కొన్నట్లుగా, వర్షపు నీరు సముచితం కాకపోవడం వల్ల ప్రాంతంలో కూలీ నిల్వ, రోడ్లపై జలంగా నిల్వ అవ్వడం వంటి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఈ సమస్యపై స్పందిస్తూ లహుకుమార్ తెలిపారు, “ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా డ్రైనేజ్ పరిస్థితి ఉంది. దీన్ని ముందుగానే పరిష్కరించేందుకు చర్యలు చేపడతాము” అని అన్నారు. తక్షణమే గ్రామ ఉపసర్పంచ్ సూచనతో అధికారులు డ్రైనేజ్ క్లీన్ చేయడం ప్రారంభించారు. తద్వారా వర్షపు నీరు సరిగ్గా గోడలకు, రోడ్లకు చేరకుండా నివారించబడుతుంది.

# రాహుల్ గాంధీ ని దేశ ప్రధానిగా చూడడమే ధృపదంగా పనిచేయాలి

**ఖానాపూర్ ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి ):** భారతదేశ ప్రధానిగా రాహుల్ గాంధీని చూడడమే ధృపదంగా అడుగులు వేయాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క అన్నారు వికారాబాద్ అనంతగిరిలో తెలంగాణ, ఏపీ డిసిసి అధ్యక్షులకు పది రోజుల శిక్షణ కేంద్రం లో మూడవ రోజు శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సందర్భంగా మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ శాసనసభ్యులు నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఉమ్మడి అదిలాబాద్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆత్రం సుగుణ జాదవ్ నరేష్ పాల్గొన్నారు సంఘటన్ సృజన్ ప్రోగ్రాం చైర్మన్ ఆధ్వర్యంలో సెక్రటరీ వంశీచంద్ర రెడ్డి, చైర్మన్ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నేతృత్వంలో ఈ శిక్షణ శిబిరంలో,నిర్వహించబడుతుంది దేశంలోని సామాజిక, ఆర్థిక సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించాలంటే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాల్సిన అవసరం ఉంది. ఆయనను ప్రధానిని చేసే లక్ష్యంతో ఇరు రాష్ట్రాల అధ్యక్షులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో పనిచేయాలి. కాంగ్రెస్ పార్టీ కేవలం రాజకీయ వేదిక మాత్రమే కాదు, అంటరానితనం కుల వివక్ష నిర్మూలనకు పోరాడిన సామాజిక సంస్కరణల ఉద్యమం. వైకాం, చౌదర్ సత్యాగ్రహాల నుండి నేటి వరకు



సామాజిక సమానత్వం కోసం కాంగ్రెస్ నిరంతరం శ్రమిస్తోంది. రోహిత్ వేముల ఘటన సమయంలో రాహుల్ గాంధీ స్పందించిన తీరు ఆయనలోని సామాజిక స్పృహకు నిదర్శనం. వివక్ష ఎక్కడ ఉన్నా బాధితుల పక్షాన నిలబడే ఏకైక నాయకుడు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 17, ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ చట్టం, భూ సంస్కరణలు సబ్ ప్లాన్ వంటి చారిత్రాత్మక నిర్ణయాలు కాంగ్రెస్ హయాంలోనే సాధ్యమయ్యాయి. రాజ్యాంగ విలువలను కాపాడటం సామాజిక న్యాయం అందించడమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పునరంకితం కావాలి. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ వివిధ జిల్లాల డిసిసి అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



## సత్యసాయి శత జయంతి సందర్భంగా విద్యార్థులకు పెన్నులునోట్ బుక్కుల పంపిణీ

**ఖానాపూర్ ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి ):** ప్రేమ స్వరూపి పుట్టపర్తి సత్యసాయిబాబా శతజయంతి ఖానాపూర్ మండలంలో ఘనంగా జరుపుకున్నారు గోసంపల్లి గ్రామంలోని బ్రిలియంట్ పాఠశాలలో సోమవారం సత్యసాయి జన్మదినం సందర్భంగా 92 విద్యార్థులకు ఎంపీడీవో రమాకాంత్ చేతుల మీదుగా పెన్నులు నోటుబుక్కులు అందజేశారు ఈ కార్యక్రమంలో సత్య సాయి కన్వీనర్ చిక్యాల రత్నాకర్ రావు బలాసు రాజేశ్వర్ పాఠశాల హెచ్ఎం మొగిలి తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు ఎం జె పి పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్థిక సహకారంతో పెన్నులు నోటుబుక్కుల ను విద్యార్థులకు అందజేశామని తెలిపారు ఆధ్యాత్మిక చింతనలో సత్యసాయి సేవలు స్లాగానియమని అన్నారు

## నేరడిగొండ సర్పంచుల సంఘం ఎన్నిక

**నేరడిగొండ ఫిబ్రవరి 23( ప్రజాజ్యోతి ):** నేరడిగొండ మండలంలో సర్పంచుల సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం రోజున ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఏలేటి నీలిమ -రవీందర్ రెడ్డి , నేరడిగొండ సర్పంచ్, గౌరవ అధ్యక్షులుగా రాథోడ్ కృష్ణా నాయక్ పెద్ద బుగ్గారం సర్పంచ్, ఉపాధ్యక్షులు రూపవత్ వెంకట్ రామ్ వెంకటాపూర్ సర్పంచ్, ఎలేటి మహేందర్ రెడ్డి బుద్ధికొండ సర్పంచ్, ప్రధాన కార్యదర్శిగా ఆడేపు శ్రీకాంత్ వడూర్ సర్పంచ్, కార్యదర్శిగా జాదవ్ విజయ్ వాగ్దారి సర్పంచ్, సింగారి వసుంధర నవీన్ తేజపూర్ సర్పంచ్, కోశాధికారిగా జాదవ్ కళ్యాణి మహేందర్ సవర్గం సర్పంచ్, ప్రధాన సలహాదారుడిగా రాథోడ్ సజన్ మాజీ ఎంపీపీ నేరడిగొండ , సలహాదారులు చెడమకి సుజాత గంగాధర్ లకాంపూర్ సర్పంచ్, జాదవ్ సోరాజీ రాజురా సర్పంచ్, ప్రచార కార్యదర్శిగా రాథోడ్ దినేష్ బోరిగాం సర్పంచ్, గేడం నందిని అమృత్ నాగ మల్యాల సర్పంచ్, జాదవ్ లలిత రమేష్ ఈస్పూర్ సర్పంచ్, బర్దవాల్ జీవన్ బంధం రేగడి సర్పంచ్, బానోత్ కవిత రవీందర్ ఆరేపల్లి సర్పంచ్, సభ్యులుగా బైరి లింగవ రాజేందర్ పిచరా సర్పంచ్, అగ్గిమల్ల గోదావరి - లస్మన్న, కుమారి సర్పంచ్, పులి అడెల్లుబాయి సుధాకర్ కొటికల్ (బి )సర్పంచ్,మోర లక్ష్మి ఉషన్న నారాయణపూర్ సర్పంచ్, ఆళ్ల కొండ జ్యోతి భోజన్న వాంకిడి సర్పంచ్, బాదావత్ ఉజ్వల సంపత్ చిన్న బుగ్గారం సర్పంచ్, అల్లూరి నీరజ శివారెడ్డి తరణం సర్పంచ్, రాథోడ్ సావిత్రిబాయి వంశీ కుంటాల - కే సర్పంచ్ గా ఎన్నుకున్నారు.





## నిర్మల్ పట్టణంలో వర్షాకాల వరదలు సంభవించకుండా ముందస్తు చర్యలు

**కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 23 ,( ప్రజాజ్యోతి ):** వర్షాకాలంలో, నిర్మల్ పట్టణంలో వరదలు సంభవించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో, వర్షాకాలం వరదల నివారణపై చేపట్టవలసిన చర్యలపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మల్ పట్టణంలో వర్షాకాలం అధికంగా ఇబ్బందులు కలిగే ప్రదేశాలలో నీరు నిల్వ ఉండకుండా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవసరమైన చోట కల్వర్టర్లు నిర్మించాలని పేర్కొన్నారు. ముందస్తు పటిష్ట ప్రణాళికల ద్వారా పట్టణంలో వరదల వల్ల నష్టాలను నివారించగలుగుతామని వివరించారు. పటిష్ట చర్యలు చేపట్టి, వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఈఈ అనిల్, తహసిల్దార్ రాజు, మున్సిపాలిటీ డిఈ హరిభువన్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రానున్న గోదావరి పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 23 ,( ప్రజాజ్యోతి ):** రానున్న గోదావరి నది పుష్కరాలకు తగిన ఏర్పాట్లు చేస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.సోమవారం సాయంత్రం రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ గోదావరి నది పుష్కరాల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, రాబోయే గోదావరి నది పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. ఇదివరకే సంబంధిత అధికారులు అందరితో, పుష్కరాల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించినట్లు వివరించారు. బాసర జ్ఞాన సరస్వతి దేవాలయం, పుష్కర ఘాట్ వద్దకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున, దానికి తగ్గట్టుగానే ఏర్పాట్లను చేస్తామని చెప్పారు. ప్రతి పుష్కర ఘాట్ వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ఘాట్ ల నిర్మాణం, నీటి వసతి, మరుగుదొడ్లు, పార్కింగ్ తదితర వసతులు కల్పిస్తామని తెలిపారు. ఈ వీసీలో డిపిఓ శ్రీనివాస్, నీటిపారుదల ఈఈ అనిల్, జెడ్పీ సీఈవో గోవింద్, ఈఈ ఆర్ డబ్ల్యుఎస్ సందీప్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## ఒక్కసారి గా మారిన వాతావరణం సోన్ మండలం లో భారీ వర్షం

**సోన్, ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి ):** మండలంలోని న్యూ వెల్మల్ బొప్పరం గ్రామాలలో అల్పపీడన ప్రభావంతో ఈదురుగాలులతో భారీగా రాళ్ల వర్షం కురవడం వల్ల గ్రామ సమీపంలోని సుస్వాగతం బోర్డు, అదేవిధంగా రోడ్డుకి ఇరువైపుల చెట్లు విరిగి, విద్యుత్తు తీగలపై పడటంతో విద్యుత్కు అంతరాయం ఏర్పడింది. గ్రామ సర్పంచ్ రాచకొండ సాగర్, గ్రామ యువకులు వెంటనే స్పందించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కింద పడిన చెట్లు, బోర్డు, విద్యుత్ తీగలను జేసీబీ సహాయం తో తొలగించడం జరిగింది. కావున ఈ రాళ్ల వర్షప్రభావం వలన ప్రజల అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ రాచకొండ సాగర్ కోరారు.

# అంతర్రాష్ట్ర సైబర్ మోసగాళ్ల గ్యాంగ్ అరెస్ట్

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 23, (ప్రజా జ్యోతి):** సైబర్ క్రైమ్ పై ఉక్కు పాదం మోపుతూ, సైబర్ క్రైమ్ నేరా లను తగ్గించేందుకు జిల్లా పో లీసు యంత్రాంగం మరో అడు గు ముందుకు వేసిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎస్ తెలిపారు. అంతరాష్ట్ర సై బర్ నేరగాళ్ల ముఠా గ్యాంగ్ ను అరెస్టు చేయడం జరిగింద ని, ఆదిలాబాద్ వన్ టౌన్ పో లీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి నట్లు వివరాలను వెల్లడిం చారు.ఆదివారం సాయంత్రం సుమారు 04.00 గంటల స మయంలో ఎన్‌టీఆర్ చౌక్ వ ద్ద వాహనాల తనిఖీలు నిర్వ హిస్తున్న సమయంలో నలు గురు సైబర్ మోసగాళ్లను పో లీసులు అదుపులోకి తీసుకు న్నారు. ఈ విషయమై అదే రో జు సాయంత్రం 06.30 గంట లకు జి. రమ్య, ఎస్ఐపీ, ఆది లాబాద్ ఐ టౌన్ వారు ఫిర్యా దు నమోదు చేశారు. అరెస్ట్ అయిన ఎ-1: మొహమ్మద్ ఇ ర్ఫాన్(29), ం/శీ ఎం.డి. షరీ ఫ్, నివాసం: ఇ-40, గలి నం.13, సుభాష్ విహార్, నార్త్ ఘోండా, గర్హీ మెండు, భజన్ పురా, ఉత్తర ఈస్ట్ ఢిల్లీ జిల్లా, ఎ-2: సాహిల్ (25), ం/శీ అ స్లాం మాలిక్, నివాసం: హౌస్ నం.109, గలి నం.2, జాకిర్ హుస్సేన్ కాలనీ, మీరట్ సిటీ, ఉత్తరప్రదేశ్, ఎ-3: అనాస్ (20), ం/శీ నదీమ్ మాలిక్, చిరు వ్యాపారి, ఎ-4 (సీసీ ఎ ల్): బాల నేరస్థుడు, వయ స్సు (17), ఓల్డ్ సీమాపురి, జి ల్మిల్, ఈస్ట్ ఢిల్లీ,నిందితులు కొంతకాలంగా ఆదిలాబాద్ ప రిసర ప్రాంతాల్లో తిరుగుతూ ప్రజల వద్ద నుండి పాత మొబై ల్ ఫోన్లను తక్కువ ధరలకు కొనుగోలు చేసి, వాటిలోని మ దర్‌బోర్డులు, బ్యాటరీలు, సాకె ట్లు వేరుచేసి ఇతర రిపేర్ చేసి న ఫోన్లలో అమర్చేవారు.పాత మొబైల్ ఫోన్ల ద్వారా కస్టమర్ల డేటా, ఐఎంఈఐ నంబర్లు సేక రించి బ్యాంకు అధికారుల మ ని చెప్పి అమాయక ప్రజలను మోసం చేసి, ఓటీపీలు పొందు తూ వారి ఖాతాల నుండి డ బ్బులు దోచుకునే సైబర్ మో సాలకు పాల్పడే ఉద్దేశంతో వ్యవహరిస్తున్నట్లు విచార ణ లో వెల్లడైంది.మిగిలిన స్క్రాప్ మొబైల్ ఫోన్లను ఢిల్లీలో తెలి యని వ్యక్తులకు విక్రయించి లాభాలు ఆర్జించే వారు. ఆది వారంన రెండు బ్యాగులు, చి



న్న కవర్లలో స్క్రాప్/పాత మొ బైల్ ఫోన్లు (దాదాపుగా1500) తీసుకుని ఆదిలాబాద్ బస్ స్టాండ్ వైపు వెళ్తుండగా, ఎన్ టీఆర్ చౌక్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుం డి పరస్పర సమాచారం పం చుకోవడానికి ఉపయోగించిన నాలుగు సెల్ ఫోన్లు, పాత మొబైల్ ఫోన్లు, మదర్ బోర్డు లు, బ్యాటరీలు తదితర వస్తు వులను స్వాధీనం చేసుకున్నా రు. ఈ కేసులో తదుపరి ద ర్యాప్తు కొనసాగుతోందని, ము ఖ్యంగా ప్రజలు తక్కువ ధరకు తమ మొబైల్ ఫోన్లను విక్రయి స్తూ మోసపోవడం జరుగు తుందని, పరోక్షంగా నేరాలలో తమ పాత్ర ఉండేలా జరుగు తుందని వాటి వల్ల అప్రమ త్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. ముఖ్యంగా ఈ సైబర్ నేరగాళ్లు ఇతర దేశాల నుండి, ఇతర రాష్ట్రాల నుండి మీకు చెందిన మొబైల్ ఫోన్ల ద్వారా సైబర్ నేరాలు చేసే అ వకాశాలు ఉన్నాయి. వాటిలో మీరు చిక్కుకునే ప్రమాదం ఉ న్నందున, తెలియని వారికి మొబైల్ ఫోన్లను అమ్మ వద్దని సూచించారు. ఈ కార్యక్ర మం లో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, వన్ టౌన్ సిఐ బి సునీల్ కుమార్, ఎస్సైలు నా గనాథ్, అశోక్, రమ్య సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.



# ఎఫ్ పిఎస్ టి ఆధ్వర్యంలో ఆన్ లైన్ పరీక్షలు

**ఆదిలాబాద్ టౌన్, ఫిబ్రవరి 23, (ప్రజా జ్యోతి):** ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీ చర్స్ తెలంగాణ (ఎఫ్ పి ఎస్ టి) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన జి ల్లాస్థాయి భౌతిక రసాయన శాస్త్ర ప్రతిభా పరీక్ష ప్రభుత్వ డైట్ కళాశాల ఆదిలాబాద్ లో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వర కు ఆన్లైన్ విధానంలో నిర్వ హించారు. మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థిని విద్యార్థులు ఈ పరీక్షలో పా ల్గొన్నారు .ఈ పరీక్షలో రాష్ట్ర స్థాయికి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారు ఎంపి క అయ్యారు. వారి వివరాలు ఇలా ఉన్నాయి. యు.అశ్వక్ 9వ తరగతి టీజీ ఎంఎస్ బో థ్, రోహిత్ 9 వ తరగతి జె డ్పీఎస్ఎస్ ఉట్నూర్, అశ్విత 9వ తరగతి టీజీఎమ్ఎస్ బోథ్ , సుఫియాన్ 8వ తరగ తి జి హెచ్ ఎస్ ఆర్ పి ఎల్ లు ఉన్నారు. ఈ కార్యక్రమం లో ఎఫ్ పి ఎస్ టి ఆదిలాబా ద్ జిల్లా అధ్యక్షులు ఏ. విద్యా సాగర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఎస్.చంద్రశేఖర్ ,జిల్లా సైన్స్ అ ధికారి ఏ భాస్కర్ ,జిల్లా క్వాలి టీ కోఆర్డినేటర్ బి.లక్ష్మయ్య , అసిస్టెంట్ అకాడమిక్ మాని టరింగ్ ఆఫీసర్ డి.అజయ్ కుమార్ అదేవిధంగా వివిధ పాఠశాలల నుంచి విచ్చేసిన గైడ్ టీచర్లు , విద్యార్థులు పాల్గొన్నారు.



# గర్భిణీలు ప్రతినెల సమీప ప్రభుత్వ ఆస్పత్రిలో చూయించుకోవాలి

**నేరడిగొండ ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి ):** నేరడిగొండ మండలంలోని పలు గ్రామాలలో గల మూడు నుండి నాలుగు నెలల నిండిన గర్భిణీలను నేరడిగొండ( పి ఎస్ సి )ప్రభుత్వ ఆసుపత్రి నుండి హెల్త్ చెకప్ మరియు స్కానింగ్ కొరకు 102 అంబులెన్సులో బోథ్ (సి హెచ్ సి ) ప్రభుత్వాసుపత్రికి పంపిస్తున్నట్లు హెచ్ ఈ ఓ పవర్ రవీందర్ తెలిపారు. హెచ్ ఈ ఓ పవర్ రవీందర్ మాట్లాడుతూ.. గర్భిణీలు రక్తహీనత ఉన్న ఇతరాత్రా ఏ సమస్యలు ఉన్న ప్రతి నెల సమీప ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి చూయించుకోవాలని సమీప ప్రభుత్వ ఆసుపత్రిలోనే నార్మల్ డెలివరీ చేయించుకోవాలని డాక్టర్లు అన్ని వేళలో అందుబాటులో ఉంటారని అన్నారు. ఇందులో హెల్త్ సుప్రవైజర్ సంతోష్, హెల్త్ అసిస్టెంట్ సాయన్న,102 సిబ్బంది స్వామి, ఆశ గౌరీ బాయి, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

# దేవస్థాన చైర్మన్ కొప్పుల లక్ష్మణ్ ,ప్రధానార్చకులు వెంకటరమాణా చార్యులు.



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 23 ,( ప్రజాజ్యోతి ):** నిర్మల్ జిల్లా కడెం మండలంలోని దిల్దార్ నగర్ గ్రామ సమీపంలో గల అరణ్య ప్రాంతం లో కొండ గుహపై వెలసిన శ్రీ అక్క కొండ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు స్వామివారికి ప్రతినిత్యం పూజలు ని ర్వ హిం చ డం జరుగుతుందని దేవాలయ చైర్మన్ కొప్పుల లక్ష్మణ్ ప్రధానార్చకులు కొద్దిపర్తి వెంకటరమణాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు గతంలో స్వామివారికి వారానికి రెండు రోజులు మంగళవారం శనివారం పూజలు నిర్వహించడం జరుగుతుండేదని తెలిపారు ఈమధ్య భక్తుల తాకిడి ఎక్కువ అవడం వలన భక్తుల కోరిక మేరకు ప్రతిరోజు స్వామివారికి ఆరాధన కార్యక్రమాలు నిర్వహిస్తామని అర్చకులు తెలియజేశారు అంతేకాకుండా పండగల సందర్భంలో విశేష పూజలు నారసింహ నవరాత్రులు రోజులలో స్వామివారికి రోజుకో విధంగా విశేష పూజలు నిర్వహిస్తామని వారు తెలిపారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారికి ప్రతి శనివారం పంచసూక్తాలతో పంచామృత అభిషేకం, అష్టోత్తర శతనామార్చన, చేస్తూ సేవా కాలం ,నివేదన, హారతి ,శాత్తుమరై ,మంగళా శాసనం చేస్తామని అర్చకులు వెంకటరమణాచార్యులు తెలియజేశారు . ఈ పూజా కార్యక్రమాలకు భక్తులు పూలు, పండ్లు, కొబ్బరికాయలు వివిధ పూజా సామాగ్రి తీసుకొని వచ్చి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు.

# రాష్ట్రస్థాయి క్రీడల్లో ఆదిలాబా ద్ ప్రభంజనం

**35 పతకాలతో ఓవరాల్ ఛాం పియన్‌షిప్ కైవసం**

**విజేతలను అభినందించిన కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 23, (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఈ నెల 17 న నిర్వహించి న తొలి రాష్ట్రస్థాయి ప్రత్యేక అవసరాలు గల పిల్లల క్రీడా పోటీల్లో ఆదిలాబాద్ జిల్లా వి ద్యార్థులు అద్భుత ప్రతిభ కన బరిచి జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. వివిధ విభాగాల్లో సమిష్టి ప్రతిభతో మొత్తం 35 పతకాలు సాధించి ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ను కైవసం చే సుకున్నారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని సోమ వా రం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రా జర్షి షా విజేత విద్యార్థులను, వారికి శిక్షణనిచ్చిన ఉపాధ్యా యులను ప్రత్యేకంగా అభినందించారు. విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేసి, క్రీడల్లో మ రింత రాణించాలని ప్రోత్స హించారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పో షించిన వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్‌లను శాలువాల తో సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు గల పిల్లల్లో అపారమైన ప్రతిభ దాగి ఉందని, క్రీడల్లో వారు సాధించిన ఈ విజయం ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. సరై న ప్రోత్సాహం, మార్గదర్శక త్వం ఉంటే వారు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో కూ డా రాణించగలరని పేర్కొన్నారు. జిల్లా నుంచి మొత్తం 26 మంది విద్యార్థులు ఈ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. ప్రత్యేక అవసరా లు ఉన్నప్పటికీ తమ ప్రతిభ ను నిరూపించుకుంటూ రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానాన్ని సాధిం చడం విశేషమని అభిప్రాయ పడ్డారు. విద్యార్థుల విజయా నికి తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు, కోచ్‌ల సహకారం కీల కమని, భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొనేలా అవసర మైన సహకారం అందిస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరల్ అధికారులు తిరుపతి, రఘు రమణ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయా మ ఉపాధ్యాయులు, కోచ్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎం పి డబ్లు సిబ్బంది లింగన్న కుటుంబ సభ్యులకు చే యూ త

**గుడి హత్నూర్, ఫిబ్రవరి 23,( ప్రజా జ్యోతి):** గ్రామ అభివృద్ధిలో నిరంతరం తన సేవలు అందించిన లింగ న్న లేని లోటు మాకందరికి తీ వ్ర బాధాకరమైన విషయమని గుడి హత్నూర్ గ్రామ సర్పంచ్ ఆడే శీల అన్నారు. ఎంపిడబ్లు సిబ్బంది అందరిని కలుపు కొ ని పెద్ద దిక్కుగా ఉంటూ గ్రా మానికి ఎనలేని సేవలు అం దించారు అని అన్నారు. వారు చనిపోయిన సంద ర్భానుసారంగా ప్రతి సారి వారు అందరి కీ గుర్త స్తునే ఉంటారన్నారు. కుటుంబ సభ్యులు బాధ నుం డి కోలుకోవడంలో సమయం పడుతుంది కనుక, కుటుంబ సభ్యులకు తమ వంతుగా 5 వేల రూపాయలు చిన్న సహా యం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు డాక్టర్ రాజు, ఉప స ర్పంచ్ నిఖిల్, అమీన్ కారో బారీ, అవినాష్ పాల్గొన్నారు.



# ప్రజావాణి అర్జీలను తక్షణం పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 23, (ప్రజా జ్యోతి):** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజ ల నుంచి స్వీకరించే ప్రతి అర్జీ ని క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టి సమస్యలను త్వరితగతిన పరి ష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదే శించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీ ల ను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ, ప్రజావాణి ద్వారా వచ్చే ప్రతి దరఖాస్తు ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా శాఖల వారీగా సమీ క్షించి నిర్ణీత గడువులో పరిష్కరించాల్సిన బాధ్యత అధి కారులపై ఉందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సామాజిక భద్రతా పెన్షన్లు, ఉ పాధి హామీ పనులు, భూ భా రతి సమస్యలు తదితర అం శాలకు సంబంధించి మొత్తం 98 అర్జీలు అందినట్లు తెలిపా రు. ఆయా అర్జీలను సంబంధి త శాఖలకు వెంటనే పంపిం చి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టా లని అధికారులను ఆదేశించా రు. ప్రజలకు న్యాయం చేయ డమే లక్ష్యంగా పనిచేయాల ని, సమస్యల పరిష్కారంలో జాప్యం జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీవో స్రవం తి, జడ్పీ సీఈఓ, డీఆర్డీఓ రవీందర్, మైనారిటీ సంక్షేమ అ ధికారి కలీం, ఎస్సీ సంక్షేమ శా ఖ అధికారి సునీత, ఈడీ ఎ స్సీ కార్పొరేషన్ మనోహర్, డై రెక్టర్ రమేష్, వివిధ శాఖల జి ల్లా అధికారులు, సిబ్బంది త దితరులు పాల్గొన్నారు.







## డిసిసి అధ్యక్షుల శిక్షణ శిబిరాన్నీ సందర్శించిన జిల్లా నాయకులు – అశ్విన్ రెడ్డి

**నేరడిగొండ ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి ):** వికారాబాద్ జిల్లా అనంతగిరిలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల డీసీసీ అధ్యక్షులకు నిర్వహిస్తున్న పది రోజుల శిక్షణ శిబిరాన్ని ఏలేటి అశ్విన్ రెడ్డి సందర్శించారు. అశ్విన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి మరియు పార్టీ సంస్థాగత నిర్మాణానికి ఎంతో తోడ్పడుతుందని అలాగే గ్రామ స్థాయిలో పార్టీ ని మరింత పటిష్ట పరిచేందుకు చాలా దోహదపడుతుందని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్,కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క,నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వేడమ బొజ్జు ఉన్నారు.

# రాయి గూడ సర్పంచ్ ను స న్మానించిన మహిళా కమీషన్ సభ్యురాలు

**సిరికొండ, ఫిబ్రవరి 23, (ప్రజా జ్యోతి):** సిరికొండ మండలంలోని రా యిగూడ గ్రామ పంచాయతీ కి ఏకగ్రీవంగా ఎన్నికైన పెందూ ర్ లక్ష్మణ్ రావును మహిళా కమీషన్ సభ్యురాలు కుమ్రం ఈ శ్వరీబాయి ఘణంగా స త్కరించారు. గ్రామస్తులు పెందూర్ లక్ష్మణ్ ను ఇటీవలే జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్న విషయం విదిత మే. ఈ సందర్భంగా పెందూర్ లక్ష్మణ్ రావుని ఇంద్రవెల్లి మండల కేంద్రంలో రాష్ట్ర మ హిళా కమిషన్ సభ్యురాలు తన నివాసంలో పూల మొక్క ను అందించి శాలువాతో ఘ నంగా సన్మానించి అభినందిం చారు. ఈ కార్యక్రమంలో రా ష్ట్ర మహిళ కమిషన్ సభ్యురా లు కుంరం ఈశ్వరి బాయి తో పాటు, రాష్ట్ర ఎస్సి, ఎస్టీ కమి షన్ సభ్యురాలు కుస్రం నీలా దేవి, ఎన్ ఎం ఎస్ ఎస్ అధ్య క్షురాలు సర్పే సోంబాయి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తు ల ఆశలను వమ్ము చేయ కుం డా సర్పంచ్ గ్రామ అభివృ ద్ధే లక్ష్యంగా పని చేయాలని సూ చించారు. ఈ సందర్భంగా రా ష్ట్ర కమిషన్ సభ్యులకు , ఎన్ ఎం ఎస్ ఎస్ అధ్యక్షురాలి కి ధన్యవాదాలు తెలియజేశారు.



# ఆదిలాబాద్ జిల్లాకు పథకాల పంట

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 23, (ప్రజా జ్యోతి):** గతవారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రారంభ మైన తెలంగాణ రాష్ట్ర పోలీ సు గేమ్స్, స్పోర్ట్స్ మీట్ లో ఆదిలాబాద్ జిల్లా కు సంబం ధించిన మహిళా కానిస్టేబుళ్లు అద్భుత ప్రదర్శన ప్రదర్శించి 400 మీటర్స్, 800 మీటర్ల పరుగులో 2 స్వర్ణ పథకాల ను ఏఆర్ కానిస్టేబుల్ పి పూజ సాధించింది. యోగ లో జిల్లాకు చెందిన రూపా అనే మహిళా కానిస్టేబుల్ రెండు కేటగిరీ లలోబంగారు, కాంస్య పథకాలను సాధించింది. ము ఖ్యంగా బ్యాడ్మింటన్ సింగిల్స్ లో ఏఆర్ డి ఎస్పి కమతం ఇంద్ర వర్ధన్ అద్భుతమైన ప్రద ర్శన కల్పించి రాష్ట్రస్థాయిలో రజత పథకాన్ని సాధించారు. అదేవిధంగా 4100 రిలే ప రు గులు నిజామాబాద్ జిల్లాకు సంబంధించిన ఇద్దరితో కలిసి జిల్లాకు చెందిన ఇద్దరు మహి ళ కానిస్టేబులు పి పూజ, ఎం రోహిని లు కాంస్య పథకాన్ని సాధించారు. జిల్లా పోలీసు కీర్తి ప్రతిష్టలను శిఖర స్థాయికి మహిళా పోలీసు సిబ్బంది చే ర్చడం గమ నార్హం. సోమవా రం పోలీసు ముఖ్య కార్యాల యం లో పథకాలను అందు కున్న క్రీడాకారులను జిల్లా ఎ స్పీ ఆహ్వానించి ప్రశంసా పత్రా లను, పథకాలను అందజేసి భవిష్యత్తులో జిల్లా కీర్తి ప్రతిష్ట ల ను మరింత పెంచేలా కృషి చేయాలని తెలిపారు. పథ కా లను పొందిన అధికారులను, కానిస్టేబుళ్లను, సిబ్బందిని ప్ర త్యేకంగా అభినందించారు. అదేవిధంగా 70 కిలోల క్యాట గిరిలో బాడీ బిల్డింగ్ లో రూప్ సింగ్ అనే కానిస్టేబుల్ కు కాం స్య పథకం లభించింది. భవి ష్యత్తులో రాష్ట్రస్థాయిలో, జా తీయ స్థాయిలో, అద్భుత మై న ప్రదర్శన కనబరిచి జిల్లా పో లీసు స్థాయిని కీర్తిని శిఖర స్థా యికి చేర్చాలని ఆశీర్వదించా రు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డి.ఎస్.పి కమతం ఇంద్ర వర్ధ న్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ వెంకటి, సిసి కొండరాజు , కానిస్టేబు ల్ రూప, రోహిణి, మీర్ సింగ్ సిబ్బంది పాల్గొ న్నారు.

# బాధితులకు అండగా జిల్లా పోలీసు వ్యవస్థ

**జిల్లా పోలీసు కార్యాలయంలో 38 ఫిర్యాదుల స్వీకరణ**

**తక్షణమే స్పందించి పరిష్కా రానికి ఆదేశాలు**

**సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో గ్రీవెన్స్ డే**

**సమస్యల పట్ల బాధ్యతాయు తంగా వ్యవహరించాలి**

**అసాంఘిక కార్యకలాపాలపై సమాచారాన్ని 87126599 73 వాట్సప్ ద్వారా తెలియ జేయాలి**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 23, (ప్రజా జ్యోతి):** బాధితుల పట్ల జిల్లా పోలీస్ యంత్రాంగం అండగా ఉంటుం దని జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ఐపీఎస్ తెలిపారు. సోమ వారం పోలీసు ముఖ్య కార్యా లయంలో జరిగిన గ్రీవెన్స్ డే సందర్భంగా ప్రజా ఫిర్యాదుల ను నేరుగా స్వీకరించారు. జి ల్లా నలుమూలల నుండి వ చ్చిన ఫిర్యాదుదారులు నేరు గా జిల్లా ఎస్పీకి తమ సమస్య లను విన్నవించుకున్నారు.వెం టనే స్పందించిన జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారు లకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చి సత్వరమే పరిష్కరించా లని సూచించారు. బాధితుల సమస్యల పట్ల బాధ్యతాయు తంగా వ్యవహరించాలని, త్వ రితగతిన సిబ్బంది కేటాయిం చి సమస్య పరిష్కారానికి కృ షి చేయాలని తెలిపారు. జిల్లా నలుమూలల నుండి దాదాపు 38 ఫిర్యాదుదారులు తమ స మస్యలను జిల్లా ఎస్పీకి తెలి యజేశారు. వచ్చిన ఫిర్యాదు లలో భూ సమస్యలు, కుటుం బ సమస్యలు, కేసుల పురోగ తులపై తమ సమస్యలను జి ల్లా ఎస్పీకి నేరుగా తెలియజే శారు. అసాంఘిక కార్యకలా పాలపై, చట్ట వ్యతిరేక కార్యక లాపాలపై ఎలాంటి సమాచా రం ఉన్నా నేరుగా జిల్లా ఎస్పీ నిర్వహించబడుతున్న వాట్సా ప్ ద్వారా 8712659973 నెం బర్ కు సమాచారం అందించ వచ్చని తెలిపారు. సమాచా రం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

## ఇంటి లోనికి అక్రమంగా ప్రవే శం, దాడి

**మావల ఫిబ్రవరి 23, (ప్రజా జ్యోతి):** కేఆర్కే కాలనీలో జరిగిన ఇం టి లోనికి అక్రమ ప్రవేశం, శారీ రక దాడి, ప్రాణహాని బెదిరిం పుల ఘటనలో ఇద్దరు నింది తులను మావల పోలీసు లు అదుపులోకి తీసుకున్నారు.

**ఘటన వివరాలు:**

గత 20, న రాత్రి సుమారు 21:00 గంటల సమయంలో, నిందితులు రసం గంగన్న (ఎ 1), అతని మామ రసం రామ చందర్ (ఎ2) ఫిర్యాదుదారు జాధవ్ శ్రీకన్య ఇంటిలో బల వంతంగా ప్రవేశించారు. పోలీ సుల దర్యాప్తు ప్రకారం, పాత వ్యక్తిగత విభేదాల కారణంగా మద్యం మత్తులో ఉన్న వీరు, బాధితురాలు తన చిన్న పిల్ల లతో ఇంటిలో ఒంటరిగా ఉన్న సమయంలో ఇంటిలోకి అక్ర మంగా ప్రవేశించారు. ఎ1 (గం గన్న) చేతిలో కత్తి పట్టుకొని బాధితురాలి జుట్టు పట్టుకొని, ఎ2తో కలిసి ఆమెను నేలపైకి తోసి దాడి చేశారు. ఈ సమ యంలో బాధితురాలి అత్త జా ధవ్ లక్ష్మి సహాయం కోసం వ చ్చేసరికి, ఆమెపై కూడా దాడి చేసి, ప్రాణహాని బెదిరింపులు చేసి అక్కడి నుండి పారిపో యారు. ఫిబ్రవరి 21న అందిన ఫిర్యా దు మేరకు మావల పోలీసు లు క్రై. నం. 129/2025 గా కేసు నమోదు చేసి, భారతీయ న్యాయ సంహిత (బిఎన్ ఎస్) సెక్ష న్లు 331(6), 115(2), 351(2) బీ/ఎ 3(5) కింద విచార ణ ప్రారంభించారు. మావల స బ్-ఇన్స్పెక్టర్ ఆదేశాల మేర కు ప్రత్యేక బృందం నిందితుల ను కేఆర్కే కాలనీ ఆటో స్టాం డ్ వద్ద గుర్తించి, సోమ వారం ఉదయం 10:00 గం టలకు అదుపులోకి తీసుకుం ది. బాధితులను బెదిరించడానికి ఉపయోగించిన సుమారు 6 అంగుళాల కత్తిని ఏ1 వద్ద నుండి స్వాధీనం చేసుకున్నా రు.దర్యాప్తులో ఎ2 (రసం రా మచందర్) పై ఇప్పటికే క్రైం. నం. 201/2025 లో భారతీ య న్యాయ సంహిత సెక్షన్లు 303(2), 317(2) కింద కేసు నమోదై ఉందని తెలిసింది. ఇద్దరు నిందితులను ఆది లాబాద్ జ్యూడీ షియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ముందు హాజరు పరచ గా, మరింత ద ర్యాప్తు కోసం 15 రోజుల న్యా య పరిరక్షణ (జుడీషియల్ రిమాండ్) కోరారు. మహిళ లు, పిల్లల భద్రత కు మావల పోలీసులు కట్టు బడి ఉన్నార ని, శాంతి భద్రత లను భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించా రు.



# సమాచార హక్కు రక్షణ చట్టంపై అవగాహన సదస్సు

**అదిలాబాద్ టౌన్, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి ):** అదిలాబాద్ జిల్లా కేంద్రంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2025 సొసైటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు వర్ని సంతోష్ అధ్యక్షతన సోమవారం నిర్వహించాగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కొండుగుర్ల కమలాకర్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సామాన్యుని వజ్రాయుధమని అన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారానే పారదర్శకత, జవాబు దారితనం సాధ్యమని అన్నారు. ప్రతి ఒక్కరూ సహ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సామాన్యుడు ప్రభుత్వ పథకాల, కార్యక్రమాల నిధులు, ఖర్చులు వివరాలు తెలుసుకోవడం సార్ చట్టం ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని అంతటి గొప్ప వరాన్ని రాజ్యాంగం ఆర్టిఐ చట్టం ద్వారా కల్పించిందన్నారు. సంవత్సర హక్కు చట్టాన్ని బలపడటం చేయడానికి తమ సొసైటీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రతి ఒక్క కార్యకర్త ప్రభుత్వాధికారి సమన్వయంతో సహ చట్టం అమలు కొరకు మరియు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అనంతరం సమాచార హక్కుల లక్షణ చట్టం 2025 తెలంగాణ రాష్ట్ర నియామకాల ఇంచార్జ్ చందమల్ల సుధాకర్ సూచన మేరకు అదిలాబాద్ జిల్లానూతన కమిటీని నియమించారు. జిల్లా అధ్యక్షులుగా వర్ని సంతోష్, ఉపాధ్యక్షులుగా గుగ్గిళ్ళ స్వామి, ప్రధాన కార్యదర్శిగా తాళ్ల రవీందర్, కార్యదర్శిగా మాసం అనిల్, ప్రచార కార్యదర్శిగా పెందురు బండు , కోశాధికారిగా తాబ్రేజ్ ఖాన్ మరియు అదిలాబాద్ నియోజకవర్గ కమిటీ అధ్యక్షులుగా ప్రభాకర్,కార్యదర్శిగా వాగుమారే రాజు, కోశాధికారిగా మేకల జితేందర్ , బోథ్ నియోజకవర్గ కమిటీ అధ్యక్షులుగా ఉప్పరపు సత్యరాజు, కార్యదర్శిగా గోట్టి ముక్కుల ప్రేమేందర్, కోశాధికారిగా సంగు నరేందర్ ను నియమించారు.

# కొత్త ఆలోచనలకు నాంది పలకాలి



**నిర్మల్ జిల్లా ప్రతినిధ ,ఫిబ్రవరి 23 ,( ప్రజాజ్యోతి ):** విజ్ఞాన శాస్త్రంలో విద్యార్థులు కొత్త ఆలోచనలకు పదను పెట్టాలని విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న అన్నారు . జేవిఎన్ఆర్ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ మరియు ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో సోమవారం 8 , 9 విద్యార్థులకు జిల్లాస్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న హాజరయ్యారు.టాలెంట్ టెస్ట్ ద్వారా విద్యార్థుల్లో సైన్స్ పట్ల మక్కువ పెరుగుతుందని, కఠినతరమైన అంశాల పైన నైపుణ్యత వస్తుందని, చిన్నతనం నుంచే జీవితంలో సైన్స్ ను అలవర్చుకోవాలని అన్నారు. 19 మండలాల నుంచి 57 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఉర్దూ మీడియం నుంచి జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా పరీక్ష నిర్వహించడం జరిగింది. 10 పాఠశాల నుంచి 20 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి విద్యార్థులు .ఎస్ కె అద్నన్, తానూర్ జిల్లా పరిషత్తు పాఠశాల , ఆర్.నందిని,జిల్లా పరిషత్తు బాలికల పాఠశాల ఖానాపూర్ మహవీష్, నర్సాపూర్ జి. రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి వినోద్ కుమార్ గారు, ఫిజికల్ సైన్స్ ఫోరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నారాయణ వర్మ,బచ్చు శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు కూన రమేష్, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి రఫీక్ గారు సంఘ బాధ్యులు వందన, దేవేందర్, నభి,, సుధాకర్ గారు పాల్గొన్నారు....